మృత్యుంజయశర్మ, జొన్నలగడ్డ

ద్రోణప్రతిజ్ఞ

రాజమహేంద్రవరము, 1925

Record no. 156

Mṛtyuñjayaśarma, Jonnalagaḍḍa

Drōṇapratijña

Rājamahēndravaramu, 1925

Record no. 156

Bibliographic Record Target

మృత్యుంజయశర్మ, జొన్నలగడ్డ.
ద్రోణప్రతిజ్ఞ / జొన్నలగడ్డ మృత్యుంజయశర్మ విరచితము . - 1. కూర్పు.
రాజమహేంద్రవరము : కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్, 1925.
78, 2 p. ;20 cm.
Record no. 156

Mṛtyuñjayaśarma, Jonnalagaḍḍa.
Drōṇapratijña / Jonnalagaḍḍa Mṛtyuñjayaśarma viracitamu . - 1. kūrpu. - Rājamahēndravaramu : Kāḷahasti Tammārāvu aṃḍ Sans, 1925.
78, 2 p. ;20 cm.
Record no. 156

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

1241

శ్రీ రస్తు

ద్రోణప్రతిజ్ఞ

జొన్నలగడ్డ మృత్యుంజయశర్మ
విరచితము

1241

ప్రకాశకులు

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు

సంస్కృతాంధ్ర బుక్కుడిపో ప్రొప్రయిటర్సు
రాజమహేంద్రవరము

1000 ప్రతులు మొదటికూర్పు

రాయవరమున
శ్రీ మేరీ ముద్రాక్షరశాలయందు
మల్లిడి సత్తిరెడ్డిగారిచే ముద్రింపబడినది

1925

 [వెల 0—12—0

సీ. క్కాళహస్తి కులాబ్ధి కన్నదోషాకరు
డోయన నొప్పారుచో సకల క
ళలఁ సంస్కృతాంధ్ర భాషల మిక్కుటములైన
యభిమానమున బోషణార్థియయి మ
హాత్కవిజాల సమాశ్రిత సరసులో
యన కవిగనుచు యానందమందు
స్త్రిభిసంఘునాశన స్థిరచిత్తుఁడగుచు ని
చ్చలు నిచ్చలర్థికి గలుగసిచ్చు

ఆ. త్రనర ధీబలాన తాతయోయనగ త
మ్మాఖ్యుడొప్ప వానికగుత సిరి; చి
రాయురున్నతులు నొసంగి విధాత గా
వుత సమస్తజన వితతులుమెచ్చ

ఇందలి పాత్రలు

—:o:—

భరద్వాజుఁడు—ఋషి

ద్రోణుఁడు—భరద్వాజుని కుమారుఁడు

ద్రుపదుఁడు—పాంచాలవిభుఁడు, భరద్వాజుని శిష్యుఁడు

ధర్మరాజు, భీముఁడు, అర్జునుఁడు—పాండురాజుకుమారులు

కృపుఁడు—పాండవులగురువు

పాండురాజు }
భీష్ముఁడు }
ధృతరాష్ట్రుఁడు }

దుర్యోధనుఁడు—ధృతరాష్ట్రుని కుమారుఁడు

వాణీదాసు—ద్రుపదాస్థానకవి

ఇట్లు

14—9—25
రాజమహేంద్రవరము }

కాళహస్తి తమ్మారావు

అవిఘ్నమస్తు

ద్రోణప్రతిజ్ఞ

ప్రవేశము—సూత్రధారుడు

మ. శుచినేత్రుండు శుచార్చకుండు తలపై ♦ శోభిల్లు గంగాసతిన్
శుచినిష్టంబునదాల్చి దానశుచియై ♦ సూరాళి శోషింపగా
ఖచరబృందముగావ నీలగళుడై ♦ గంభీరమున్ విద్యలన్
శుచిలక్ష్మిన్ శివుడిచ్చుగాక సభకున్ ♦ శోచిన్ నివారించుచున్

(పుష్పాంజలి సభపై జల్లి)

ఓసీ ప్రియురాలా! నేపథ్యవిధానమైన నొక్కతూరి నిటురమ్మా.

నటి—ఆర్యమిశ్ర! ఇదిగో వచ్చితిని నన్ను పిలిపించుటకు కారణమేమి.

సూత్ర—నేటి సభాతలంబు సకలకలాప్రవీణులు, శాణభుక్ వాణీ గణనాసమర్థులును, రసగంగాధర ప్రతాపరుద్రీయ గ్రంథాంకుర సంఖ్యానసమర్థులును, గౌతమాది మహాఋషిప్రోక్త శాస్త్ర మహావన క్రీడాపరతంత్రులగు విప్రులచే నిండియున్నది. అట్టితరి దేనిచే వీరిమనంబుల సంతోషింపజేయుదుమా యని యోచించుచున్నాను.

నటి—ఆర్యమిశ్రా! దీనికై యింత చింతింపనేల? నాటకనామంబున తనరారు గ్రంథంబు లనేకములు గలవుకదా. వానిలో నొక్కదాని ప్రదర్శింతుము.

సూత్ర—ప్రేయసీ! సభాసదుల బట్టి మననాటకంబులు కూడ మారవలయును. నేటిసభ కనుగుణ్యమైన పాత్రంబుకై వెదకుచుంటి.

నటి—మన "ద్రోణప్రతిజ్ఞ" ప్రదర్శింపరాదా? (నవ్వును)

సూత్ర—సమయంబునకు జ్ఞప్తిచేసితివి. నీవుపోయి పాత్రధారణమొనర్ప సిద్ధముగనుండుము.

నటి—మీకేమయిన పిచ్చియా?

సూత్ర—ఏమట్లనుచుంటివి?

నటి—కవినామంబా వారికి తెలియదు? కవిసంగతి కొంచెము చెప్పరాదా?

సూత్ర—లలనా! కవిసంగతు లౌనులకు?

గీ. కాళిదాసుని కవనంబు ♦ ఘనతకెక్క
వానిపితలెరో? కులమెద్దో? ♦ జననమెచటో?
తెలియరాదంచు విడచిరో ♦ తీపికైత
గ్రోలకుండను పూర్వులు ♦ కుముదనేత్ర

ఆ. వె. వేనవేలుకవుల ♦ పేరులనెఱుగుదు
వానియందుమరసము ♦ వరలకుంట
విడువలేదె మనము ♦ పేరైననతలువక
కావరసమెమనకు ♦ గాంచనగును

నటి—అటులైన కవివిషయమై మీకు తెలియదనుమాట.

సూత్ర—తెలియుకేమి కవి;—

కం. అత్యతులవిదిత భాషా
సత్యర్థుడు కవనశక్తి సంయుతుడయ్యెన్
మృత్యుంజయుండన నవర
మృత్యుంజయుడన కవితసమేతుండగుచున్

ఇంకనీతని కవితాశక్తియూ మతి—

ఉ. అచ్చతెనుంగు సంస్కృతము ♦ లందసమానపు ప్రజ్ఞకైతయా
ముచ్చటమూటగట్టు పద ♦ ముల్ సుధలొల్కెడిమాట తేటయున్
అచ్చెరువిచ్చు భావములు ♦ నల్లిగబిల్లిగనల్ల మల్లెదా
గుచ్ఛముకైవడిన్ తనర ♦ కుందునె వద్దియమెద్దియేనియున్

నటి—అటులైన సభాసదులు తోష మొందుదురనుమాట.

సూత్ర—వనితా! సభాసదులమీద భారంబుబడె నీవు పాత్రధారణకై పొమ్ము. నేను నాప్రయత్నము పైనుందును.

నటి—చిత్తము. — (నిష్క్రమింతురు)

శుభమస్తు—అవిఘ్నమస్తు

ద్రోణప్రతిజ్ఞ

ప్రథమాంకము

మొదటిరంగము

భరద్వాజాశ్రమము

భరద్వాజుడు—భరతవర్షమా! యేటికో నే నెఱుంగను గాని కొద్దికాలంబులోనె భూభారంబు తగ్గుననియు పాపక్షయ మగుననియు నామనంబునకు తట్టుచున్నది. ఓయనంతా! చరాచరజీవలోకత్రాణపరాయణ ప్రజాధ్వంస మొనర్పితినను యపకీర్తి నాశిరంబుపై మాత్రము బడకుండ రక్షింపుము. ద్రోణుడును ద్రుపదుండును నన్యోన్యమైత్రితో మెలగుచు నేకగర్భజాతుల తెరంగున మెలంగుచుండిరి.

ఆ. సుతుడు వేదవిద్య ♦ సూక్ష్మబుద్ధిని చూచి
యదియ నేర్పు పిదప ♦ నవనిధవుకు
ఖడ్గవిద్యయందు ♦ గలమర్మములనెల్ల
కలసి నేర్చుచుండ్రు ♦ కలుగు ముదము

ఎన్నటికైన వీరికి ద్వేషంబు పొడమిన భూలోకభయంకర కదన మొందుగల్గు. దాన ప్రజాక్షోభ ముత్పత్తిల్లును. గాన వీరల కామరణాంతమైత్రి కల్గునటుల యత్నించెదను. ద్రోణుడును నృపాలుడును నిర్మలచేతస్కులు ధర్మసంస్థాపనాదీక్షితులౌటచే కలహంబునకు తానం బొసలగరు. అయినను నాకేల వృథాసందేహము!

తే. గీ. భవునికోర్కె నెరవేరు ♦ పాపమెచట
వృద్ధిజెందునో యచ్చటే ♦ విడచుబలము
ధర్మమే కీర్తిబలముల ♦ తనరజేయు
ధర్మహీనుడు జయమొంద ♦ దారిగలదె

ద్రోణునిచరిత్రంబునుగాంచినప్పుడెల్ల నాకే వింతగొల్పుచున్నది.

సీ. ద్విజులంచు తలపక ♦ ద్వేషించుక్రూరుల
దుష్టమార్గులపర ♦ దోషవిముల
బందుగులంచును ♦ భాషింపనొల్లడు
పరిహాసవాక్యముల్ ♦ మనసునొవ్వ
శస్త్రవిద్యలతన్ను ♦ నధికుడంచునుతింప
గర్వంబుపొందడు ♦ కరుణగల్గ
చింతిలుయొరులకు ♦ వంతలుగల్గగ
తన్నుదూరగకీడు ♦ తలపబోడు

తే. గీ. అట్టిశ్రామణుడుగల్గుట ♦ యధికపూర్వ
జన్మపుణ్యాన లభియించు ♦ జనులకంచు
మానసము సంతసించెడి ♦ కానియేమొ
గుణముమారునో మారదో ♦ జనునె తెలియ

ఏది యెట్టులైన వారికి నావిలువిద్య నేర్పెదను.

చ. మనమున చింతవీడితిని ♦ మామకయుద్ధ విశారదత్వమున్
తనయనృపాలవర్యులకు ♦ తప్పక నేర్పెద యుద్ధమబ్బినన్
జనుయపకీర్తి వారలకు ♦ సాయుధహస్తులు రాజకోటిలో
ఘనదురితుల్ వసింపగను ♦ కాలుని యింటికి బంపినారనన్

మరియు కొంతమంది నృపాలకుల క్షయకారకుండగు పరశురాము నుదాహరణంబుగా గొని విప్రుల క్షత్రవిద్య యనవసరంబని కు,

వాదంబుల బయల్ పరచుచున్నారు. అది నా మనంబునకు నచ్చ
దాయె. ఏలనన;—

ఉ. భండనమందు శూరుల క ♦ పాయము నిందయు లభ్యమైనచో
చండతరాసిజంపుదురు ♦ శత్రులనంచుతలంచి చిత్తమున్
యుండగరాదు శస్త్రమని ♦ యూహలుచేయుట వెఱ్ఱియేకదా
భండనమబ్బరాకలిని ♦ పట్టెడువారలు లేరె యిద్ధరన్

తే. గీ. "కలహమబ్బగ భామినుల్ ♦ సలిలమందు
కూపమందున జీవముల్ ♦ కోలుపోరె"
యనుచు సలిలంబుకోరని ♦ మనుజుడెచట
నైనకలడొక్కొ యిదివెఱ్ఱి ♦ నాగజెల్లు

కాన నానోపిన తెరంగున విలువిద్య నేర్పుదును. పరశురామచరి
తంబును గాంచ నాకొక్క సమయంబున ఘాతుక కార్యం బని తట్టు
చున్నది.

తే. గీ. "యెవ్వడో యొక్కపాపుండు ♦ జవ్వనంపు
మదముచేతను తండ్రిని ♦ నదుమ దాన
కోపవహ్నిని పరరాజ ♦ రూపకులము
లెల్లదృంచుటయనుపని ♦ హీనమగును"

అని కొందరు పల్కుచుందురు. కాని పితృవాక్య పరిపాలనా
సక్తుడు, తండ్రిమాట జవదాటనేరక మాతాసోదరుల వీడు భూ
సురుడు తండ్రి దివికేగెనని యెరింగి యట్టిఘోరప్రతిజ్ఞ నొనర్చి సాధిం
చుటయు సహజమే. సర్వము పరిత్యజించి బాలకుల విద్యాభివృద్ధికై
పాటుబడు మాకే జమదగ్ని పరాభవము హృదయపుట భేదనము
చేయ బాలకుడు త్రిభువన దహన ప్రతాప యుతు డటొనర్చె నన్న
నింద్యము కాదు.

మ. బలమా వీరులగుండెల్ దడదడన్ ♦ భాసిల్లగాజేసెడిన్
చలమా కార్యముసాగునంతవరకున్ ♦ సాధింపగాజూచెడిన్
కులమా సర్వకళానివాసమగుచే ♦ కూరెన్ శివోపాసనన్
విలసత్ శస్త్రము పితృబాధకనునే ♦ వేధింపకే వైరులన్

అదియుగాక; రాజులు మదంబుచే కన్నుగానక విప్రులతృణీక
రించుటచే శ్రీమహావిష్ణువు పరశురామరూపంబున నరుదెంచెనని తలం
చెద. లేనియెడల;—

ఆ. వె. బాలకుండు వీడు ♦ పరసేనయమితంబు
రక్తధారతడిపె ♦ లలితపితృ
శిరము తర్పణంబు ♦ చేసెనురక్తాన
యొరుల కిట్టిప్రజ్ఞ ♦ యుండునొక్కొ

అదియు గాక యెప్పుడైనను భూసురోత్తముడు వేదవిద్య
శస్త్రవిద్య రెండు సంపాదింపవలయును.

తే. గీ. ఇదిగో బ్రాహ్మ్యము క్షాత్రము ♦ నిదిగోయంచు
నిదిగో గుణరాజి మౌంజియు ♦ నిదిగో నిదిగో
దండమిదియేను వైరుల ♦ చెండనిదిగో
ఖడ్గమంచును భూసురుల్ ♦ గలరుచూప

ఉ. సర్వమువీడినామిచట ♦ శంభుపదంబుల గొల్తుమంచవన్
సర్వములోనెనుండునిట ♦ జంతువులంచు వచించురాజులన్
శర్వకృపాకటాక్షమున ♦ సంశయమందిన శస్త్రవిద్యతో
గర్వమువీడజేయుటొక ♦ కార్యము భూసురధర్మరక్షణన్

అదియుగాక మేమెన్నడు రాజానుచారులమై చరింపలేదు.
మేమెన్నడు హిరణ్యవాంఛచే రాజద్వారంబున పడిగాపులుపడి నీవు
సాక్షాత్ విష్ణువని నుతింపలేదే. అరణ్యంబుల కందమూలఫలంబుల
భక్షించి నివసించు మావద్ద కరుదెంచి మీధేను విమ్మనియు మాచిన
తకువిద్య నేర్పుమనియు మమ్ము బాధించుటయా? యీబాధనుండి
రక్షింప ద్రోణు నస్త్రవిద్యయందు కృతకృత్యు చేయుదు...

ద్వితీయ రంగము

భరద్వాజాశ్రమము

[ప్రవేశము—ద్రోణుడు, ద్రుపదుడు]

ద్రోణు—మిత్రమా! అస్త్రవిద్యయందు కొద్ది కాలంబులోన పారంగతుల మవుదుము. నీతండ్రి సింహాసన మాక్రమింప నీవు పోవుదువు. నేనును నాతండ్రిరాజ్య మాక్రమింపపోదును. కాని యెవ్వాడీ బాల్యమిత్రు నీ హృదయఫలకమునుండి తుడిచివేయవల దని కోరుచున్నాడ.

ద్రుప—సఖా! నేను సింహాసనాధిష్ఠితుండ నైన వెంటనే నిన్ను సింహాసనభ్రష్టు జేసి మా రాజ్యంబునకు రప్పించి నిన్ను సింహాసనమందు నిల్పి నీపాదసేవకుడనై యుందును.

ద్రోణు—ఏటి కీపలుకులు

మ. మదమాతంగములుండ నొక్కెడ నీ ♦ పాదారవిందంబులన్
హృదయంబందుననిల్పి కొల్వ నృపులున్ ♦ హేలారమావైభవం
బెదవీక్షింపుచు తోష మొందగనుదే ♦ పేదన్ ననుం బాపునిన్
సుదతుల్ వీవనవీచుచుండ బుధులున్ ♦ స్తోత్రంబులన్ చేయగా

అదియుగాక స్నేహలత దర్శనపానంబుచే నభివృద్ధిజెందును గాని నీవు నీరాజ్యంబున నేనునారాజ్యంబున నుండ నేమి యభివృద్ధిజెందును?

ద్రుప—మాటిమాటికి రాజ్యంబు రాజ్యంబనుచుంటివి. ఆరాజ్యంబేమొ యెఱిగింతువా?

ద్రోణు—

సీ. సేనలశిక్షించి ♦ చెండెదురిపులను
చిత్తంబుశిక్షింతు ♦ చెండమదము

లక్ష్మీనివాసంబు ♦ రాజిల్లునీచెంత
మోక్షంబుకై నేను ♦ పోరుచుందు
వందిమాగధులచే ♦ వర్ణనల్ వినియెదు
కవివంశకీర్తనల్ ♦ గనెదునేను
అన్యోన్యవైరముల్ ♦ యంతరింపగజేసి
నిలిపెదుసామంత ♦ నృపులనీవు

తే. గీ. జంతుజాలము మైత్రితో ♦ సంచరించు
శాంతికై నీవుయత్నింతు ♦ శాంతియెపుడు
నిలుపుదును నాదురాజ్యాన ♦ నృపవతంస
భేదమిసుమంత లేదుగా ♦ వింటెదీని

ద్రుప—అటులైన రాజ్యద్వంద్వంబులో నేది ఘనంబని నీ యభిమతంబు?

ద్రోణు—వామదక్షిణ హస్తంబులబోలు యుష్మదస్మదీయ రాజ్యంబులు కాని బలవంతుడు ధర్మత్రాణపరాయణుండగు నృపాలుడు లేనియెడల మా రాజ్యశాంతికి భంగంబు వాటిల్లు.

తే. గీ. రాజధర్మవృక్షంబును ♦ రక్షణంబు
చేయవిప్రుసహాయంబు ♦ చెందుచుండి
యతడె యగ్రంబు భూసురు ♦ డాదియగడె
యట్టిచో నేదిముఖ్యమో ♦ యరయుమయ్య

ద్రుప—కానిమ్ము. నీకేదైన యజ్ఞయాగాదు లొనరించు నవసరంబున ధనంబు వాంఛితంబైన బాల్యమిత్రుండు నీ విధేయుండగు ద్రుపదుడొకడు కల డనిమాత్రము తలంచుము.

ద్రోణు—మిత్రమా! సమయంబరుదేర వేరుగ నీవు చెప్పవలయునా? సమస్తవిశ్వంభరాభార దక్షుండగు భూవిభుండు మిత్రుండై యయాచితంబుగ దానమొసంగుచుండ మృతమగు వృత్తికై. ధనమదాం

ధతచేత కన్నుగానక భూసురద్వేషమను జ్వరమున పీడింపబడుచున్న నృపాలపామండుల చెంత కేమనుజుడుపోవ నిచ్చగించును. అదియును గాక సమస్తభోగంబుల పరిత్యజించి కాననంబుల కందమూల ఫలరాజిచే కాలంబు గడపుట స్వేచ్ఛావృత్తి యందలి యనురాగము చేతనుగాదె?

దృప—అవును. లేకున్నచో పూజ్యులగు నీతండ్రిగారు శస్త్రపాణులై సంగరంబున కురకి దిగ్విజయకాంక్షచే నరి శిరంబుల నరుక నుద్యమింప నెవ్వాడు మారొడ్డనగలడు? కాలరుద్రుడైన శ్మశానవాటి యందు నివసింపవలసినదే.

ద్రోణు—సఖా! మీనృపాలకులంబులో కొందరు మావ్రేలితో మాకన్నే పొడిచినట్లు మావద్ద విలువిద్య నేర్చి విప్రద్వేషంబున నాశ్రమంబుల ధ్వంసంబొనర్చి ధేనువుల తస్కరించియు జన్నముల రూపుమాపియు రాక్షసకార్యంబుల మించుచు ప్రవర్తించుచుండిరి. అది యే క్షాత్రకులంబునకు యాదవకులంబునకు ముసలంబు తెరంగున ధ్వంసకారణం బగునని చింతించుచున్నాడ.

దృప—ఆచార్యసుతా!

తే. గీ. యెట్టిగూడులో నివసించు ♦ నట్టి పలుకె
కీరమువచించు భువిలోన ♦ వేరుగాను
పలుకనేరని చందాన ♦ ప్రభువులకును
గురుల శిక్షనుబట్టియె ♦ వరలుబుద్ధి

ద్రోణు—భూపకుమారా! అట్లుకానేరదు.

ఆ. వె. విద్యయనగ దీపవిధిని ♦ భాసిలుచుండి
మర్త్యగుణము గాజు ♦ మాడ్కి గాగ
గాజురంగుబట్టి ♦ కాంతియుమారును
కాని దీపకాంతి ♦ గనగనొకటె

మరియు—

ఉ. భూపకుమారు డెప్పుడును ♦ పూజ్యుడటంచు మదిన్ తలంచి యే
రూపముదాల్చినన్ సరియె ♦ లోకములున్ నుతియింప మాగధుల్
యీ పుడమిన్ జయింతునని ♦ నింద్ర నుమాపతులింక లెక్కగే
చాపము కేలదాల్ప వన ♦ చారులు భూసురులంచు నెంచెదన్

దృప—ఆచార్యతనయా నీవు వచించినది కొంతసత్యమే. కాని భవాదృశమహాత్ములు విచ్చేసి కన్నుల పొరలూడదీయ నృపాలురు మంచిమార్గమున పోవుచుందురు.

ద్రోణు—పోనిమ్ము. తక్కిన నృపాలబాలిశులతో పనియేమి గాని సమయం బరుదేర నవమానము పురస్కరించుకొని రమ్మనిరె దవా. విప్రుల పరాభవించుట చండహుతాశకీలల చూరులో దాచుకొనుటయేసుమీ!

దృప—నీవీ చందంబున సందియం బొందుటచే నామనంబు చిన్నపోవుచున్నయది. బాల్యస్నేహితులనుండి యవమాన మేరీతి వాంఛించితివి.

ద్రోణు—సఖా! వయసుతో బుద్ధులు మారుచుండుటచే నింత వరకు వల్కితిని.

దృప—(అటుపరికించి) అదే మీపితయునస్మద్ గురువుగా రరుదెంచుచున్నారు.

[భరద్వాజ ప్రవేశము]

భర—దీర్ఘాయుష్మాన్ భవ
రాజకుమారా!

తే. గీ. ధర్మమార్గమునం దీవు ♦ తలపునిలుప
పంచభూతములాదిగ ♦ వరసుపర్వ

తేజులు రక్షించుగాశ్రుత ♦ దర్పకారి
జ్ఞానమార్గము నీకిదు ♦ ననవరతము

ద్రోణా!

కం. పదమును రక్షణాచేయుగ
వదలక ధర్మంబు నిలిపి ♦ వచ్చినయతిథుల్
ముద మొందగ సత్కారము
వదలక నొసగంగనల్పు ♦ పశుపతి యెపుడున్

తనయులారా! మీ రేదో మాటలాడుకొనుచున్నారు. అది నాకు తెలియబరచెదరా!

ద్రోణు—నాన్నగారు. బ్రహ్మక్షత్రియులలో నేరుఘనులని సందియము గల్గుటచే వాదనల సల్పుచున్నాము.

భర—వెట్టివాడా—

తే. గీ. శిరము హస్తము పదములు ♦ వరముఖమును
భాగములయందు భేదముల్ ♦ ప్రాణికుండు
గాని వీటిలో నేదైన ♦ లీనమైన
మానుజకాయంపు సౌందర్య ♦ మడగిపోదె

అట్టులనే విప్రులు సర్వవిధంబుల శ్రేష్ఠులైనను క్షాత్రంబులేని బ్రాహ్మ్యము హస్తవిహీనంబౌ కాయంబు భాతివ్యర్థమగును. తొల్లి నారాయణుండు నృపాలుర దుష్టులసంహరించి శిష్టరక్షణకై సృజించె. విప్రుల వేదరక్షణకై నియోగించె.

ద్రుప—స్వామీ! మీప్రసాదంబున కొలదికాలంబులోనే బ్రాహ్మణ క్షత్రియ కలహంబు లంతమొందునని తలంచెద.

భర—సుతా! నాదృష్టికది యసంభవమని తోచుచున్నది. భూభారం బధికమగుటచే వసుంధరా పీడానివారణార్థమై నీవైషమ్య

ములు సంభవించినవని తలంచెదను. మీరిద్దరు సోదరభావంబుతో మెలంగుచు నావైషమ్యములకు తావం బొసంగరని తలంచెద.

ద్రుప—

తే. గీ. సోదరులకెన్నడైనను ♦ చూడనగును
కలహములు రాజ్యవైభవ ♦ కారణమున
గాని మాయందు ద్వేషముల్ ♦ గాంచనగునె
దేహమంతయు కన్నులా ♦ దివిజుకైన

భర—సంతోషమే కాని విలువిద్య కొద్దికాలంబులోనే ముగియు నీవు నీ రాజ్యంబునకు పోయినప్పుడు భూసురులయందు ద్వేషంబు చూపవలదు.

తే. గీ. తపసులందున దావాగ్ని ♦ దాగియుండు
నింధనంబుల పురికొల్ప ♦ సిరుగుపారుగు
రాజులందున సహితము ♦ రణమునందు
శాయములు పీకుదుతు దాన ♦ కనుపవలదు

ద్రుప—మహాప్రసాదము

మ. గురుడా విప్రకులోద్భవుండు సఖుడా ♦ కోదండహస్తుండునై
వర బ్రాహ్మీకులమందు జన్మగనియెన్ ♦ బాల్యంబులో మిత్రులున్
సరసీజాసన వంశజుల్ నడత యీ ♦ సంబంధమా మీకు నీ
తెరగున్ గల్గియు మీనుబోధమరువన్ ♦ దేవాళిదూషింపదే

భర—ఇంకొకమాట విప్రులనందరినాజ్ఞ శిరసావహింపరాదు.

ఆ. వె. నృపుడు శ్రద్ధపీడ ♦ నీతిగల్గిమెలంగ
తలప రాత్మబుధులు ♦ దారివిడచి
శాస్త్రతతిని వీడి ♦ చదువక వేదముల్
పరుల పీడచేయు ♦ పాపమనక

ఆ. వె. సాధుజనుల జొన్ప ♦ బాధయందున పాప
మబ్బు దుష్టతతిని ♦ యధికభక్తి
విప్రులంచు పూజ ♦ వేదోక్తరీతుల
చేయ పాపమంటు ♦ చేటుగల్గు

దృప—ఆచార్యోత్తమా! ధరాతలంబున భవాదృశులందరు సర్వం బశాశ్వతంబని యెంచి కాంతారంబున వసింపరేని ధర్మంబు నాలుగుపాదంబుల వర్తించుచుండునని తలంచెద.

భర—రాకుమారా తెలియునది కొంచెమైన నాచరణలో పెట్టినయెడల మనుజు డిహమున పరమున కూడ సౌఖ్యంబు జెందు. కాన నీవెఱింగిన దంతయు నాచరణనిడి పరులాచరించునటు లొనర్చిన మేలగును.

దృప—స్వామీ! రాజ్యంబు సమస్తంబు విడనాడి గురుపాదంబులకడ తపంబొనర్ప మదికోరుచున్నది. నాకనుజ్ఞనీయ వేడుచున్నాను.

భర—వలదు నీవు కాననంబుల నివసించి తపంబొనర్ప భగవంతు నభిలాషయేని మునికులంబుననే జన్మించియుందువు. కాని నీవు రాజకులంబున జననంబొందుటచే కదనమందు రిపుల చెండాడి ప్రజాపరిపాలనం బొనర్చి దాన భగవంతుని ప్రజారూపంబున నారాధింపవలయునని భగవదేచ్ఛ.

దృప—యేలకో నాదక్షిణ నయనం బదురుచున్నది.

[సేవకుడు ప్రవేశించి కమ్మ నొసంగును]

భర—(చదివి) వత్సా! నీజనకుండు నిన్ను సింహాసనాధిష్ఠితు జేయ నిచ్ఛగించుచున్నాడు కాన వీనితో బొమ్ము.

దృప—గురోత్తమా!

సీ. ఎటులబాయగనేర్తు ♦ నీ సాధుమృగముల
నిర్మలచిత్తుల ♦ నిర్దయాత్మ

ఎటులబాయగనేర్తు ♦ నీవనతరువుల
స్వచ్ఛగంధముగల్గు ♦ చంపకముల
మఱువంగశక్యమే ♦ మత్ప్రియహాస్యముల్
వారినివిడనాడ ♦ వశమెనాకు
క్రూరశార్దూలముల్ ♦ కుఱ్ఱలచందాన
సంచరించుట చూడ శక్యమగునె
గీ. మునికుమార రమ్యనినాద ♦ ములనునాకు
వినగశక్యమె నెపుడైన ♦ మనమునందు
మాడువుంజేరు సంతస ♦ మయ్యెలవము
దుఃఖవారాశి మునిగితి ♦ ద్రోణగురుడ!

ఆచార్యవర్యా!

ఉ. ఎన్నడు నేగువాడ వన ♦ మెల్లడ గ్రమ్మరమానిబాలకుల్
మన్ననజూపకుండగను ♦ మాదెస దర్భలువానికోయు మా
సన్నుతమానివర్యులను ♦ సంతసమందునటంచు పల్కగా
నెన్నడు చూచువాడవన ♦ మింపగువృక్షలతాని కుంజముల్
తే. గీ. వీడు విప్రుడు ఘనుడంచు ♦ వేదములను
పల్కబడియున్న తనయుని ♦ భాతి నన్ను
చూచుచుండెడి మిముబోంట్ల ♦ చూడగలనె
నమితదోషంబు కాటప ♦ బ్రైనజగతి

చల్లనిమాటలచే నాసనంబున కాంతారపుష్ప సంపాదన సంజనిత శ్రమ నివారణం బొనర్చి మోమాటంబు పొంద నిది పరగేహంబా యనిపల్కి పుట్టతేనియ కావలయునాయని పృచ్ఛచేయుచు వలదని పల్కుచున్నను పుట్టతేనియ కోరకున్నచో కందమూల ఫలంబులనైన భక్షింపమని మక్కువమీర పల్కెడు మాతృసమాన నేకిరి గాంచగలను.

చ. చదువగ వెన్కపాఠములు ♦ చారు శిలాతలమందు కూర్చొనన్
యదురును బెదురులేక మృగ ♦ మచ్చట కేగుచునిల్వ చెంతలో
వదనము గోకి మోదమున ♦ పత్రము దర్భలునోట నిల్పగా
ముదమునుగాంచు రమ్యమృగ ♦ మూర్ధము ముద్దిడనౌనె భూసురా

కాంతారంబున మీయాజ్ఞచే పుష్పగుచ్ఛంబులకోయ వేర్వేరు తరువుల కరగి వృక్షాగ్రమందుండు పుష్పాలకోయ మార్గంబుగానక యస్త్రంబు ప్రయోగింప శిష్యులు పరియాచక మొనర్చి భూపకుమారా ఇవి విరులు గాని వైరులు గారను ముష్టికుమార కోలాహల సముద్రంబునవీద నేతెరంగున నగును.

భర—కుమారా! చాలు నీపరితాపంబున—

తే. గీ. కలరు వందిమాగధులట ♦ కలరుబుధులు
కలరు సైన్యము సచివులు ♦ కలరునటులు
గాయకులు నిన్ను జేరగ ♦ గలరువారు
మమ్ము మరిపింప క్షణములో ♦ మరువకుండె

యజ్ఞదక్షిణలకై ధన మార్జింప నీచెంత కరుదెంచి భూపకుమారా నీకు సేమంబె మేము భరద్వాజుల మని వచింప మీపర్ణశాలెచ్చట యని గర్వమున భాషింపవే

తే. గీ. వనవిహారార్థమై వచ్చి ♦ పర్ణశాల
గాంచి మునిబాలకులగాంచి ♦ గర్వదృష్టి
నేరిదీ యాశ్రమం బని ♦ యెరుగనటుల
పృచ్ఛచేయక నుందువె ♦ వీరవర్య

అయినను—

తే. గీ. పర్ణశాలను మరచిన ♦ మరువవచ్చు
మమ్ము భావాన తుడుచుచు ♦ మరువవచ్చు

గాని మరువంగ బోకుమీ ♦ ఖడ్గధార
నరి శిరంబుల దునుమాడి ♦ యవనిగెల్వ

ద్రుప—గురువర్యా! మీరిట్లు పలుకనగునె?

గీ. అస్త్రములు ముట్ట గురునామ ♦ మగుచునుతువ
పూజలాదిగ నొనరింప ♦ బోలుగురుని
నామస్మరణంబు చేయంగ ♦ నట్టియెడల
నెట్లు మరుతును కలదొకో ♦ యిట్టివింత

దుష్టమార్గంబున సంచరించి దండంబునకు పాత్రులైన మనుజుల గాంచినంతనే నిర్మలచేతస్కులైన మీరు కన్నులగట్టినటుల గానరాకుందురె? ప్రజల జీవనంబుల సర్వంబు నపహరించి యాశాపిశాచావిష్టులై పాంథజనుల తృణజలసంతోష విహితవృత్తుల బాధించు వారల గాంచిన మృగంబులు జ్ఞప్తికి రాకుండునే? అన్యోన్యసంపత్ వైషమ్యంబుల కలహించు మర్త్యుల గాంచిన నైజద్వేషంబుల విడనాడి మృగసింహంబు లన్యోన్య ప్రేమాభివృద్ధికై యత్నించుట జ్ఞప్తికి రాకుండునే?

భర—దానికేమిగాని నీకు కొన్ని నీతులు బోధింపవలయును రమ్ము పోవుదము.

(అందఱు నిష్క్రమింతురు)

శుభమస్తు — అవిఘ్నమస్తు

ద్రోణ ప్రతిజ్ఞ

ద్వితీయాంకము

ప్రథమ రంగము

కాంతార సీమ

ద్రోణుడు — ప్రవేశము

చిన్నతనంబునుండియు వేదాది మహావిద్యల నభ్యసించి వరులకు గరపి కాలంబు గడుపుచుంటి. కందమూలఫలంబు లారగించి గోక్షీరంబున నుదరంబునిండించుచు కాలంబుగడుపుట స్వేచ్ఛావృత్తి యందలి యభిమానంబుచేతనే కదా. నారీరత్నము సద్గుణవిరాజిత కులోద్భూతయగుటచే స్వేచ్ఛాభిలాషియై యమృతవృత్తి లభించిన వాటితో కాలంబు గడుపుచున్నది. కాని పుత్రజన్మ కల్గినది మొద లేలకో వనిత నాయందు పూర్వానురాగంబు జూపక ధనార్జనకై యత్నింపుడని చెవిసిల్లుగట్టుకొని పోరుచున్నది. దారిద్ర్యమా! నీప్రభావం బెంతని వర్ణింపవచ్చును? తల్లికి సుతునియందు కోడలియందు నిష్కారణముగ ద్వేషము. పురుషునకు తల్లిపై, భార్యపై నిర్హేతుకజాయమాన వైరము. సాధ్వికి భర్తపై, నత్తమామలపై తలంపరాని వెగటు. మనుష్యమాత్రులగు మాకెక్కడియా? సకల భూమండల శాసనాసక్తు ముద్దుల గుమ్మకు హిరణ్యగర్భదయితకు పొత్తు కల్గనీయవుకదా! వనవాసులమై సర్వసంగ పరిత్యాగులగు మాకే యీస్థితిగల్గి పట్టణంబుల

నివసించుమాటయేల? నీప్రభావంబుచేతనగాదె? పినాకపాణియు సర్వజ్ఞుండగు శంకరుండు నిర్ధనుండగుట. నగరాజతనయ యర్ధశరీరగ్రహణంబు గంగ శిరంబున తాండవం బొనర్చుటయు. నీపాలు నిరసించు మనుజుం డెచ్చటనైన కలడా? బలవంతునకు ధనవిద్యా సంయోగంబున నీ యపాంగపాతము. ధనవంతునకు సౌఖ్యమందు నీకన్నుల కరుణాకటాక్షముల కుప్ప. నాస్థితి యొక్కింత పరికించెద.

వేదఘోషలగాంచి ♦ విసుగుజెందును గాంత
విత్తమార్జింపగ ♦ వీలులేమి
అధ్యాపనముగాంచి ♦ యధికరోషము చెందు
కాలయాపనమును ♦ కారణమున
వేదాంత వ్యాసంగ ♦ వివిధచర్చలగాంచి
తలపోటటంచును ♦ తలచువనిత
మీమాంసతర్కాల ♦ పేరువిన్నంతనే
కాయంబు మంటలు ♦ గ్రాగిపోవు

గీ. ధనమె సర్వము లోకంబు ♦ ధనములేమి
యంధదర్పణ విధమున ♦ నలరుననెడి
విత్తమో విత్తమో యంచు ♦ వేదనంబు
పడెడి విద్యలమాటయే ♦ యిడదు చెవిని

అవియన్నియు నాకు లెక్కయా? కాని మొన్న సుతజన్మ లభించిన దాదినుండి పాలకై బహు ప్రయాస పొందుచుంటిమి. గో సంపాదనకై నేభూపాలునైన వీక్షించి మత్ప్రతాపంబు చూపెద. ఏనృపాలుచెంతకేగుదును? పోయి యేమని పల్కనగును? నాబాల్యమిత్రుండు ద్రుపదుడు కలడుకదా! అచ్చోటకుపోయి నాసంసారస్థితి నంతయు వెలిబుచ్చి గోసంపాదన మొనరించెదను.

తే. గీ. మాతృ యౌవన వనపీఠి ♦ హైహాతృడనగ
పితృసౌఖ్య ధనబలంబుల ♦ తృణములను
పుడుగు సుతజన్మ పున్నాము ♦ నరకనాక
కానియెడగోరు నెవ్వాడు ♦ మనమునందు

అప్పుడే యింతదవ్వునకు వచ్చితినేమి? అదియే పాంచాలదేశము

మ. ఇదియా వీరజనాళి కాస్పదము మా ♦ హేశాది బృందారకుల్
సతనంబుందు తలంచు చోటె యిదియా ♦ సారంగపాణిన్ సదా
పదముల్ కొన్ని నెరుంగ జెల్లగును సం ♦ భావ్యుండు సర్వజ్ఞుడో
నదలో నిట్లు తలంచు భూసురులకా ♦ నిచ్చోట వాసంబుగా

ఆ. వె. ఆవీరవరులు పరశు ♦ ధారిని మెచ్చరు
యబల మాతజంప ♦ ననుజవరుల
రామచంద్రుడు శూరు ♦ రణకోవిదుగనెంచ
రతడుచంపవైరి ♦ ననుజకరుణ

అనతిదూరంబుననే రమ్యంబైన సౌధంబొండు కానవచ్చుచున్న యది. అచ్చోటకేగి నామనంబున కోర్కె భూనాథున కెరంగించెద. ఏమిది! వీరలు భూసురులా? తలపై శాలువలుధరించి రాజానుగ్రహము సంపాదించుటకై వేదపారాయణ మొనర్చుచు దారి బోవుచున్నారు. వారిజోలి మనకేమి. ఎన్నడు దేహియని చేయిచాచి యడగనివాడ నగుటచే పాదంబులు ముందుకుబోవుచున్నను మనంబు పెనుగులాడు చున్నది. ఓ లోకపరిపాలనాసమర్థ! శ్రీకృష్ణ! సతతంబు నినుమదిదలంచుటచే సాలోక్యము సాయుజ్యమను నవస్థలలో సాయుజ్యమను నవస్థ కల్పించి సముద్ర మథనసమయమందు లక్ష్మీకటాక్ష వహ్ని శలభంబులై హస్తంబులు సాచి నా కొసంగుమని క్షీరసాగరు వేడిన తెరంగు నాకెరిగింపుము. సముద్రమా జడము. నీవా త్రిలోక మోహనాకారుడవు. ముక్కోటిదేవతలు నీపక్షంబు బూని పట్టుదలతో యత్నం బొన

ర్చుటచే సఫలుండవైతివి. కాని నాకు నీవొక్కరుండవే సహాయం బొనర్పవలయు, అవమానమా నీవుముందుగ రాజదర్శనార్థమై పోవు వానిచందంబున గన్పడుచున్నావే! మహీమండలు సాన్నిధ్యమున నుండినంతనే గర్వంబుపొంది వాని నాశ్రయించితేని యామహీధవునకు కీడు తప్పక గల్గును.

తే. గీ. భూసురుడ నేను మిత్రుండు ♦ పూర్వవిధిని
మెలగకున్నచో కోపంబు ♦ చలముగల్గి
వాని తుదముట్ట జేయుదు ♦ భంగపరచి
సత్యమిది విప్రకోపాన ♦ చావుగల్గు

సందియంబులతో మనంబు వ్యాకులతజెందనేల. రాజదర్శనము సత్వరమే చేసెద.

—0—

ద్వితీయరంగము

రాజసభ

దృప—మంత్రివర్యా! రాజ్యంబునందలి ప్రజలు సర్వవిధంబుల నన్యోన్యమైత్రితో సోదరులభంగి మెలంగుచు రాజవిశ్వాసము గల్గి యుండిరని వినుటకు సంతసించితిని.

మంత్రి—భూవరా! మీరు ధర్మమార్గచరులై మనుధర్మము రేఖామాత్రమైన దాటకుండ నితరులచే నాచరింపచేయుచుండ మఱొక విధంబున నెట్లుసంభవించు?

దృప—రణంబున వైరి శిరంబుల దునుమాడి జయపతాకం బెల్లయెడల స్థాపింపవలయునని చాలదినంబులనుండి కోర్కె గలదు.

మంత్రి—కదనంబన్న సామాన్యమా! కొద్ది దినంబులలోనె మీకార్యము సాఫల్యమగును.

ద్రుప—స్వచ్ఛందవృత్తిచే కాలంబు గడుపుచు తపంబొనర్చు ఋషిబృందసౌఖ్యము మాబోంట్లకు దుర్లభమేకదా!

మంత్రి—దేవా! భగవంతుడు కొన్ని జీవుల తపం బొనర్చి తన్ను భజింపుమనియు, కొన్ని జీవుల ప్రజాసేవ యొనర్చి తన్మూలంబున తన్ను కొలువుమనియు నియమించును. అట్టితరి మీబోంట్లకు కాననంబున తపం బొనర్చుటకై కోర్కె యేల కలుగవలయును?

ద్రుప—కవిశిఖామణులారా! నిన్నటిదినంబున నేనొసంగిన సమస్య పూరింప శక్తెవరికి గలదు? ఆచతురాననుండైన నమర్థుండు గాక నారాయణనాభి పంకజమందు దాగియున్నాడు. మీరు—

చ. "తెలుపవె పద్మవైరమును ♦ దేహమునందున మచ్చనడ్గినన్"

అనికదా చెప్పిరి. నానోపినతెరంగున పూరించెద.

లలనయొకర్తుగాంచి శశి ♦ రాజితరూపయటంచు నీర్ష్యచే
నలకలగాంచి మేఘుడని ♦ నవ్వగ తన్నను గోరు గ్రుచ్చుచున్
జలజము భామపాదముల ♦ సామ్యముగల్గగ వైరమూనెగా
తెలుపవె పద్మవైరమును ♦ దేహమునందున మచ్చనడ్గినన్

ద్రుప—ఇచ్చువాని గాంచిన నడుగకోర్కె హెచ్చుటచే మఱొకసమస్య నొసంగెద.

మ. "పదవుల్ పొందరెసూనుతెప్పుడును స ♦ న్మాన్యుల్ పితల్ గల్గుచో"

వాణీదాసు—

మధుసానార్థ నివాసమా గృహము రా ♦ మారత్నమాకూతురా
చదువావల్లన వేయువిద్య యయినన్ ♦ సంభావనామిన్నయా
నెడవీక్షింపగ నీదుతండ్రిఘనతే ♦ యీపూజ్యతన్ పొందగా
పదవుల్ ....గల్గుచో

ద్రుప—ఇంకొకసమస్య:

"కృష్ణసోదరి పెండ్లాడె ♦ కృష్ణువింత"

వాణీ—

తే. శల్యభూమాత పరిజనుల్ ♦ చారుదేహ
మొక్కటియె భుక్తిసారంబు ♦ యొదవదైన
మూరుగెల్వగజాలిన ♦ నరుడటంచు
కృష్ణసోదరి పెండ్లాడె ♦ కృష్ణువింత

(ద్వారపాలకుడు కమ్మనిచ్చును)

ద్రుప—(చదువును)

క. వనవాసియు చిరమిత్రుడు
ఘనశరుడున్ నీతిశాలి ♦ నినుపరికింపన్
జనుదెంచెను మునితిలకుడు
వనవాసిని పోలుచుంట ♦ జనరక్షణచే

(నవ్వుచు) ఏమి! నమ్ముచూచుటకు మిత్రుండు మునికులతిలకుండు యరుదెంచెనా! బట్టుతెరంగున నాస్తుతి యొందులకో ఇట్టివాచాలుతో, నాత్మశ్లాఘపరాయణుతో నేను మైత్రి నొనర్పలేదే? సేవకా! వాని ప్రవేశబెట్టుము.

సేవ—చిత్తము. (అనినిష్క్రమించును)

[ద్రోణుడు—ప్రవేశము]

ద్రోణు—"పాయాత్ కుమారజనకాఖ్య ఉమావిలాసః శంఖప్రభశ్చ నిధనశ్చ గవీశయానః గంగాంచ పన్నగధరశ్చ పినాకసక్తః యాద్యాత్కుశేణ సహితో రహితో భవంతం"

ద్రుప—మహాత్మా! యీయాసనంబున కూర్చుండుము.

ద్రోణు—భూవరా! నేను నీచిరకాలమిత్రుండనగుటచే.

ద్రుప—ఏమి! నీవు నాచిరకాలమిత్రుండవా?

తే. గీ. భూసురుడవీవు భూభర్త • పోరునందు
వైరిజాలము చెండాడి • వరలుముందు
ముష్టినెత్తిడివానికి • మూర్ధమందు
మకుటధారణచేసెడి • మాకునెటుల
సఖ్యమబ్బెడికారులు • చదువవలదు

ద్రోణు—నీవు నన్ను సామాన్యునిగా నెంచవచ్చు. ఒక్కసారి భరద్వాజాశ్రమమందు నీతో విలువిద్య నభ్యసించినద్రోణు హృదయ ఫలకంబున పరికింపుము.

ద్రుప—మూర్ఖా! కారులు పల్కవలదని నేనుడివినను జ్ఞానంబు లేకుండెనే? భరద్వాజాశ్రమంబున నీకాపీనధారితో నేను ధనుర్విద్యనేర్చితినట! బాడబవంశవంచకశిరోమణీ! జన్నిదము నీప్రాణముల రక్షించె. సత్వరంబుగ నాసభ వీడిపొమ్ము.

ద్రోణు—రాజా! నీవు వనవాసులు వీరు మనల చేయునదేమని గర్వంబున మెలంగుచుంటివి కాబోలు! పరశువు కేలదాల్చి యనేకభూపతుల భూశయనుల జేసిన క్షత్రవంశదావానలు కార్తవీర్యార్జునానిలు పరశురాము మరచితివా?

ద్రుప—వాడు లెక్కయా? ద్రుపదార్జున మెంతకాలము కాన్పింపదో యంతదనుక పరశురామప్రభావము.

ద్రోణు—

తే. గీ. శస్త్రధారణజేసిన • సంగరమున
శూలియైనను పందయై • కాలుపురికి
జేరవలయును బాడబ • పౌరుషంబు
తెలిసియుండియు నిట్లాడ • తెలివిలేదె

ద్రుప—బాడబప్రతాపంబు నే నెరుంగనిది కాదు. చిన్నపిల్లలకు సంగరరహస్యముల నెరిగియు నెరుంగకనేర్పి యసహాయశూరు

శుభమస్తు—అవిఘ్నమస్తు

ద్రోణప్రతిజ్ఞ

తృతీయాంకము

ప్రథమరంగము

శాంతారసీమ

ద్రోణుడు—ప్రవేశము

ఏమి! యీపరాభవము? ఎంత మరచెదనన్నను మరపురాకున్నది. ఆకల్లవాక్యంబులు, ఆజంబూకనర్తనంబులు, ఆవిధేయుతలు గాంచి సజ్జనుండనితలంచి సఖ్యంబొనర్చినందులకు మూఢుండువంచించె. ఎన్నడు దేహీ యని హస్తంబుచాపని నన్ను యాచకునిభంగి తలంచి పొమ్మనువరకు పలికె. ధనలక్ష్మి తన్నువరించినంతనే కన్నుగానక మావంటి సాధుల తృణీకరించునా? ఇంతకు వానిననేల? పండితులమనియు, కవులమనియు వానిపాదంబుల నెదతలంచుచు శ్రీమహావిష్ణువని స్తుతించు ద్విజులదూషింపవలయును. ఓవిప్రులారా! రాజులందరు విప్రులు మోసగాండ్రనియు, వారిని గౌరవింపరాదనియు వేనోళ్ళ దూషించుచు పరాభవించుచుండ మీరలు దాసానుదాసులై వారి పాదసేవజేయుట భావ్యమా? ఒక్కసారి పరశురామచరితంబు మనోనయనంబుల వీక్షింపుడు! తుచ్ఛప్రాణంబుల కాసించి భీరులై వీరంమన్యుల పదకమలంబుల భావమందునిల్పి స్వేచ్ఛావృత్తి కగ్నిచంతంబున మెలంగనేల? సకలభూమండల దిగ్విజమూర్ధమై మీ యాశీర్వచనము

బునా? సకలభూమండల దిగ్విజయానంతరము వాహినరచ్చుచుండగ ముల బ్రాహ్మణనిందల, మహాముని పరాభవముల, రంగస్థ ప్రకర్షం బును మనంబున తలపరాదే! ఛీ! వీరలతో నాకేమి? ఒకభండాలు సాయంబు నే కోరనేల? నేపోయిన రణరంగంబున భారద్వాజ క్రోధ వహ్నికి తుచ్ఛనృపాలుర నాహూతిచేయుదునా? వలదు. వలదు. కోపమా! నన్నావహించి ప్రతిజ్ఞాభంగంబు సంభవింపజేయకుము. కట్టా! దేశంబంతయు పరిభ్రమించినను నాకోర్కె నెరవేర్చు శిష్యు డొక్కడు కానరాడు.

సీ. ధనముండ వేడుగా ♦ ఘనశస్త్రతతులేల
నను చూపల్కెడివారు ♦ యవనివిభులు
పరసేన చెండాడ ♦ వరయోధులుండంగ
మాకేలవిద్యలన్ ♦ మందమతులు
వాడబుల్ వీరలు ♦ పార్థివుండను నేను
కూడికల్ వలదని ♦ కోరుసుకడు
భండనంబున మేము ♦ చెండాడవలెనన్న
చాలుమాకుండిన ♦ చదువులనును
తే. గీ. పలువిధంబుల నుడివెడి ♦ వారిగాంచ
నాశలన్నియువీడెడి ♦ యవనిభర్త
నెటుల పరిభవమొందింతు ♦ నెటులతృప్తి
చెందుదునటంచు మనమున ♦ చెందెనార్తి

మ. విలువిద్యంబెను నేర్వుమా యనగనన్ ♦ పీడింపకో భూసురా
చలమా సున్నగు కోరికావలయమా ♦ సంగ్రామమున్ కోరనే
నిలలో శాంతియె గోరుచుందుననుచున్ ♦ హేలానృపావాక్యముల్
పలుకున్ గాదె నృపాలబాలిశులు నా ♦ పంతంబుచేకూరునే

మరియు

మ. మొనకాంతారమునందు గాంచితిని స ♦ మ్మోహంబు చేకూరగా
వనవాసిన్ బలశోభితాంగునరియా ♦ బాలుండువీడేయగున్
యనుచున్ చింతిల బాలగాంచె చనె మో ♦ హాంధుండు నేనెట్లుగా
ఘనకోదండరహస్యముల్ తెలిపెదన్ ♦ కార్యంబు సాధింపగా

ఇంకొకచోట

ఉ. బాలుడు సత్వయుక్తుడును ♦ పార్థుని గర్వముద్రుంప శక్తుడున్
కేలియటన్న ముందడుగు ♦ ఘీంకృతనాగముతోడ హేలయున్
బేలయుకాడు కాంతలను ♦ విలునుగాంచడు వెంటనంటగా
నేలయువన్నిధూర్తుడవె ♦ హీనులటంచుతలంపవృద్ధులన్

ఒక్కరాకుమారుడు కదనంబనుమాట వచ్చినంతనే తన పౌరుషంబెల్లెడ పారునట్లు ప్రగల్భంబులపల్కి సమయంబరుదేరి శత్రుమధ్యంబుననిల్పిన గాత్రంబు స్వేదపూరితంబై చలించుచుండు. ఇట్టులే నృపాలురందరు మెలంగుచున్నారు. (చూచి) అల్లదే యెవ్వరో రాకుమారులు కందుకకేళీలగ్నమానసులై యొండొరుల మించ యత్నించుచు గాత్రమెల్లెడల వెదజల్లుచు నయనానంద మొనర్చుచున్నారు. వీర లెవరో యెరింగి నాకనుకూలశిష్యులగునెడ నాప్రతిజ్ఞ సాధింపజూచెదను. మొదట వీరలందరు ప్రేమబద్ధులని తలంచితి గాని యదివట్టి యపభ్రంశమని తట్టుచున్నది. శాంతి ముఖంబున వెదజల్లుచుండు నా పురుషు చతుర్భుజంబులవోలె నల్గురుబాలకులు గొల్చుచుండి వాని మాటయే శిరసా వహించుచున్నారు. ఇచ్చటనుండియె వారి కృత్యముల చూచుచుండెదను. (ఆశ్చర్యముతో) బాలకా! తోషము! తోషము! యొకబాలకు తొడనంబున పీడించు తెరంగున కన్పడి వేరొకఁ డలసుడై యుండ కందుకంబున వానిపీడించితివే! వలకోగాని నామనంబు నీబాలకు డాకర్షించుచున్నాడు. ముఖముగాంచిన గాత్రము

తాండవమాడుచున్నది. క్షాత్ర మణుమాత్రమైన కల్గిన శాంతము శూన్యమై కన్పడినవారితో కలహంబునకు డీకొనుచుందురు. కాని బాలకుండైనను శాంతక్షాత్రమైత్రి వృద్ధి నొందించుచున్నాడు. కందుక కేళి నంబులపాద నవసరంబనికాబోలు పాదరూపంబునదాల్చి పంచబాణంబులుగల్గి పంచబాణునిచరిదంబున మెలంగుచున్నాడు. వీడె నాకు తగినశిష్యుడు. మదగజంబును సత్వంబున తృణీకరించుచు కందుకంబును తన్నినపుడు కంపలు కందుకసత్వపరీక్షకై పైకరుదెంచినవో యన కన్పడుచున్నవి. వీని యాకారచేష్టలుగాంచిన మల్లగదాయుద్ధంబులగాసి చావకల్గాసై పుణ్యమున కర్హత లేదని తోచుచున్నది. ఆ కుఱ్ఱడు పెరవారు తన్నుడీకొన చమత్కారమున బుద్ధికౌశల్యము చూపి తప్పించుకొని యన్యుల పదభ్రష్టుల నొనర్చుచున్నాడు. ఈకుఱ్ఱడన్ననో సత్వంబున తన్నుమించువారు లేకపోవుటచే కన్పడినవారి డీకొనుచు స్కంధంబుల ప్రకోష్టఘాతంబుల పీడించుచున్నాడు. వారియువురిలో నాడింభకుడు నాకు తగినవాడు. అరరే! పాపము బంతినూతిలో పడినదే. ఇదే మంచిసమయము పోయి నానేర్పుజూపి వారి జేజేలు పొంది గురుత్వము పొందెదను. (బాలకులగాంచి) బాలకులారా! యిత్తెరంగున వెలవెలబోవనేల? కందుకంబుతీయ యత్నింపుడు.

ధర్మ—అనుజులారా!

ఆ. వె. కందుకంబునీట ♦ గన్పడుచుండెడి
తీయుమార్గమేమి ♦ తెలియదయ్యె
శస్త్రవిద్యనేర్చి ♦ యస్త్రముల్ గల్గియు
లాభమేమిగాన ♦ రాదు మనకు

భీము—అగ్రజా!

తే. గీ. వలదు యోచనచేయగ ♦ బంతితీయ
కూపమందుననురికెద ♦ గుడ్డలన్ని
ఊడ్చి ...

త్రాడుగాపేని వేయగా ♦ దారిగాంచి
దిరుగ బంతితో వచ్చెద ♦ త్వరగబంపు

అర్జు—సోదరా! కూపంబునదిగుటన సామాన్యమా?

ఆ. వె వ్యర్థమయ్యెగురుని ♦ బాణదానంబును
వ్యర్థమయ్యెబ్రతుకు ♦ వారియందు
కందుకంబుతీయ ♦ గాంచమిమార్గంబు
యేమిచేయదోచ ♦ దిట్టితరిని

ఆ. వె. గురువుసకలశాస్త్ర ♦ కోవిదుడుండెనా
యిటులపరితపింప ♦ నేలమనకు
కృపునిచెంతకేగి ♦ కేళీవిచారంబు
తెలియబలుకచేయు ♦ తెలుగునుడువ

ద్రోణు—బాలకులారా! యేల మీరు దీనవదనంబులతోడ నటునిటుచూచెదరు?

ధర్మ—అయ్యా! బంతి నీటబడియుండుటచేత దాని తీయుటకు మార్గంబుగానక పరితపించుచున్నాము.

ద్రోణు—

తే. గీ. వదనరూపములనుగాంచ ♦ వైరివరుల
చించిచెండాడుక్షోణిపు ♦ లంచు తెలియు
నీటపడియున్న తీయగ ♦ నేర్పులేదె
బంతివిలువిద్యగల్గిన ♦ ఫలమదేమి?

అర్జు—ఆర్యా!

తె. గీ. హస్తతాడనపీడచే ♦ నలసియుండి,
నీటడాగినబంతిని ♦ పోటుతనమె;
బాణగాజిచే గ్రుచ్చుచు ♦ బాధపడుప
క్షాత్రధర్మముమెచ్చునె ♦ నరసమగునె

ద్రోణు—ఏమి ఆదాటులు! నీచమత్కారము నాచెంతనా?

ఉ. వైరిమదేభసింహులను ♦ వారలచంపగ నావహంబులో
శూరులుదాగిరే బ్రతుక ♦ జూచుట శత్రులఖడ్గధారలన్
భీరులుదానవీనుదురె ♦ ప్రేగులుకుత్తుకదాల్చకుండగా
పోరుసమత్స్యరూపమును ♦ పొందుచుచంపెడి నీటడాగివన్
వీరుడుచక్రపాణి హాయ ♦ పీవరకంఠుని వేదచోరునిన్

అర్జు—ఆర్యా! మీవద్దదాచనేల, మాప్రయత్నంబులు సర్వంబు విఫలంబయ్యె.

ద్రోణు—(అస్త్రరజ్జువుచే బంధితీయును)

అర్జు—ఆర్యా!

ఆ. వె. నామమేది యెచటి ♦ భూమి నివాసంబు
యెచటికేగకోర్కె ♦ యిటుల రాగ
కారణంబదేమి ♦ కాంతినివీక్షింప
విప్రులంచుతోచు ♦ వీరవర్య!

ద్రోణు—నామ రూపంబుల చెప్పుటాచార విరుద్ధముకాదా? మీగురునామంబేమి?

అర్జు—ఆర్యకృపుడు.

ద్రోణు—కృపుడా?

అర్జు—అట్లడుగుచుంటిరేమి?

ద్రోణు—అతడు మాబావమరదియే.

అర్జు—(నమస్కరించి) మారాజ్యంబున కరుదెంచుటకు కతంబేమొ తెలియజేయ వేడుచున్నాను.

ద్రోణు—వత్సా! మహీతలంబెల్ల శాసించు పాండునృపాలు దర్శించి గోవుల గొనిపోవ వచ్చితిని.

అర్జు—ఆర్యా! ఆపూజ్యుడే మాసోదరుడు ధర్మజుండు. కౌరవ

వంశశిరోమణి పాండురాజు మాపిత.

ద్రోణు—వెనుకపోయినకొమ్మ కాలికి తగిలె ననునటులాయె. సదనంబు జేర పోదుమా?

అర్జు—చిత్తము (రహస్యముగా) అగ్రజా! వీరివద్ద ధనుర్విద్య సర్వంబు గ్రహింపవలయు.

ధర్మ—గోగ్రహణం బొనర్చినతోడనే గృహంబునకు పోవునేమొ?

అర్జు—అయినను తండ్రిగారితో చెప్పి సాధ్యమయినంతవరకు యత్నింతుము.

ధర్మ—అట్టులేకానిమ్ము.

ద్రోణు—రహస్యసంభాషణంబులకేల తాసంబాసంగ?

అర్జు—గురూత్తమా! మిమ్ముల మారాజ్యంబున సత్కరింపగొనిపోవుచున్నాముకదా యను సంతోషము.

ద్రోణు—(తనలో) వీనికోరికయు నావాంఛయు నేకరీతిగ మెలంగుచున్నది. దైవమేరీతిగ చేయనున్నాడో? యిదియు భావి శుభసూచకంబని తలంచెద.

[కృపుడు—ప్రవేశము]

తే. గీ. అర్జునీతుల్య పావను ♦ డర్జునుండు
అర్జునునిబోల బలమందు ♦ వర్జునుండె
యాదవాంబుదతతికెల్ల ♦ నర్జునంబు
అర్జునుండర్జునుండేను ♦ యనుజవరులు
నర్జునంబునుబోలగ ♦ నాహవమున

దాని గాంచినప్పుడెల్ల నామనంబు సంతోషంబున నోలలాడుచుండు.

ఆ. వె. కఱుకువీఁకువరుల ♦ కార్యంబునెరవేర్ప
కఱుకువీఁకురూప ♦ కాంతిగాంచ
కఱుకువీఁడుయుద్ధ ♦ గాంభీర్యమందున
కఱుకుగాక యొఁగులు ♦ కఱుకైభువిని

దక్షిణనయనం బేలకో శుభసూచకంబై మాటిమాటికి నదురుచున్న యది.

ఆ. వె. గాంగగాంగహరణ ♦ కార్యజ్ఞుఁడౌవాఁడు
మకుటధారణంబు ♦ మకుటిబాధ
యనుచువల్కువాఁడు ♦ మనుజనాయకుఁడైన
ధర్మజుండువైరి ♦ ధర్ముఁడగుచు

అల్లదే యనతిదూరంబులోనె యెవరినో పూజ్యు వెంటగొనుచు పాండుసూను లరుదెంచుచున్నవారు. పాండుపుత్రులారా!

ఉ. కందుకమందు మానసము ♦ గల్గుట చూడరు నాదుకష్టముల్
చందురు డర్ణవంబువిడి ♦ సాగెడి మానుషతోషదాయియై
ముందరఁబోవుచుండె వశు ♦ భూసురవర్యులు వారితానముల్
పొందగఁబానసంధ్యతతి ♦ పొందగ సంధ్యయొనర్పఁబోదుమా

ధర్మ—ఆర్యసంభాషణంబున పూజసేవ కాలస్యమైనందులకు సూర్యభగవానులు మమ్ము రక్షించుగాత.

కృప—ఆర్యులెవరు?

ధర్మ—మీబావగారట.

కృప—

తే. గీ. స్వాగతము ద్రోణ యరుదెమ్ము ♦ సంతసంబు
క్షేమమేకద యజ్ఞయా ♦ గములు తపము
మాత భార్యాసుతులకును ♦ మంగలంబె
యెప్పుడరుదెంచినావయా ♦ యిచటికీవు

మీరాకకు గతంబేమి.

ద్రోణు—అది యంతయు సావధానముగఁ బల్కెదనుగాని రాజప్రాపకమున కేమైనఁగలదా?

కృపు—ఎందులకు?

ద్రోణు—పిల్లవానికి క్షీరంబులు వాంఛితంబగుటచే గోత్రయ వాంఛచే నరుదెంచితి.

కృపు—బావా!

తే. గీ. నగలు నాణెములుండఁగ ♦ నవ్యవసన
రాజి కల్యాగ హాటక ♦ వాజులుండ
గోత్రయంబును వాంఛించు ♦ గురువుగాంచ
పాదత్రయమును వాంఛించు ♦ వడుగుఁజోచు

ద్రోణు—నీపరిహాసకములకేమిగాని మీరాజు దానంబొసంగుననియా నీయభిప్రాయము.

కృప—

ఉ. దానముచేయుకోరికలు ♦ తల్లడమందున జన్మమొందఁగా
కాననమందు వజ్రముల ♦ కల్పలతౌత్రయుకాండదగ్ధమున్
మానసమందు గర్జనము ♦ మానినసామ్యము వచ్చుమేఘమున్
మానృపుదానమిచ్చియును ♦ మానితకాంతిని వీడకున్నచో

ద్రోణు—బావా! అస్త్రవిద్యా కోవిదత్వమే కాక పరగుణపర్వతీకరణ సాహిత్యము కూడ సంపాదించితివే.

కృప—బావా! నీకు కావలసినది గోత్రయంబా? లేక మాభూపగుణగణనంబా?

ద్రోణు—గోత్రయంబు.

కృప—నేను మొదటనే గ్రహించితిని. గోవత్రపంచకంబు కదా!

ద్రోణు—వెఱ్ఱివాడా!

తే. గీ. లోకముల నోర భూపతి ♦ వీకవీడి
గోరనేలను శస్త్రాళి ♦ కువలయపతి
సాహవంబున నిర్జించి ♦ హాయియనగ
పాలనంబును చేయనే ♦ బావభువిని

కృప—అవ్వును కాని గృహంబునకు పోవుదమురమ్ము.

ద్వితీయ రంగము

[పాండురాజు మొదలగువారుకూర్చుండ
ప్రవేశము, ద్రోణుడు, కృపుడు]

పాండు—గురూత్తమా! నమస్కారము.

కృప—దీర్ఘాయుష్మాన్ భవ. (ద్రోణునితో) యీయాసనంబున దయచేయుడు.

పాండు—మహాత్మా! నమస్కారము. ఆయాసన మలంకరింపుడు మీనామంబున నేయుక్షురాళి విరాజిల్లుచుండె? ఏదేశము మీవియోగానలంబున దందహ్యమానమై తనరారుచుండె?

కృపు—ద్రోణుండు

పాండు—(లేచి నమస్కరించి) ద్రోణాచార్యా! నమస్కారము. నేడు సుదినము

ద్రోణు—హస్తమెత్తి—

తే. గీ. ఖడ్గధారలగాంచిన ♦ ఖడ్గపతన
పాండుభూవరతతులెల్ల ♦ పాదధూళి
శిరమునందున దాల్చగ ♦ శివుడుగాచు
పాండుభర్తప్రియుండు నీ ♦ పాండువిభుని

గీ. కీర్తి సర్వత్రవ్యాపించి ♦ కృష్ణగూడ
శ్వేతచేయగ కలహాముల్ ♦ శీతకిరణ
చూడ సతికిని లచ్చికి ♦ చూడనమ్యో
శంఖకాంతుడౌ విష్ణువన్ ♦ శంకగల్గ

పాండు—భూసురా! భారద్వాజా!

ఉ. కోరుము రాజ్యకాంక్షజన ♦ కోరుమునిచ్చెద రత్నపేటికల్
కోరుమునాగయూథములు ♦ కోరుమువాజులు కోరుమిచ్చెదన్
వీరసహస్రముల్ ధనము ♦ పీవరగోవులు చిత్తవృత్తిలో
కోరుము భోగకాంతలను ♦ కోరిన ప్రాణమునైననిచ్చెదన్

ద్రోణు—భూవరా! వలదు. సమస్తంబువీడి కాననంబుల తపంబొనర్చు మాకు రాజులతో పనియేమి? అయినను బాలకునికి క్షీరంబు కావలసియుండుటచే నాయస్త్రవిద్య ప్రదర్శించి గోత్రయంబు గొనిపోవలయునని వచ్చితిని.

పాండు—మీవంటిభూసురులు కోరినదేకాక విలువిద్య పరీక్షించుటయునా?

(నేపథ్యమునుండి)

పరీక్ష ఇదివరకేముగిసినది.

పాండు—ఎవడురాఅది? తుచ్ఛా! శాసితసకలమండలుండుపాండుభూపాలుండు ద్రోణు నస్త్రవిద్యామూర్తికి దానంబొసంగ నీవా పరీక్షించునది?

అర్జు—(ప్రవేశించి) నాన్నగారు తప్పు క్షమింపుడు. పరీక్షిదివరకే ముగిసినది.

ద్రోణు—పరీక్షయు దానిబహుమతియు నిదివరకే ముగిసినవి.

అర్జు—(నవ్వును)

ద్రోణు—తిరిగినేను గోవులయాచించుటచే మిమ్ముల పరీక్షిం

పుడని వేడుచుంటిని.

పాండు—యిదియంతయు మాయగానున్నది.

కృపు—ఆ. వె. కందుకంబునీట • నిందుముఖులు వైవ
గురుడు బాణతతిని • కూపమునను
బంతితీసె దాన • బాలకులెల్లరు
గురుడటంచు వాని • కోరినారు

పాండు—అర్జునా! నీయభిమతంబేమి?

ద్రోణు—నన్ను బాలకుండు గురువుగా నెన్నుకొనియె. నేను వాని మత్ప్రియశిష్యునిగా నెన్నుకొంటి. ఇంక మీయనుజ్ఞయేవాంఛితంబు.

పాండు—అట్లయిన కుమారుని మీయధీనమందుంచితిని.

ద్రోణు—సరియే. బాలకా! గృహంబునకుపొమ్ము.

పాండు—మీ రెన్నడీ ప్రాంతములకు వచ్చువారలు కారు. మీ చిరమిత్రుండును సహాధ్యాయి నగు దృపదు దర్శించితిరా? అతనికి క్షేమమేకదా?

ద్రోణు—భూపాలా! అందరు నీవలె భూసురార్చనా పరతంత్రులనితలంపవలదు. మాకటాక్షగర్వనిమీలితలోచనలబ్ధసుసదనులగుదురు. దృపదుండు సింహాసనలబ్ధనృపదుండై నవమానించుటచే కొద్దిదినంబులలోనె నరకవాసుండగు.

పాండు—ఆ. మిమ్ముల పరిభవించుటా? యేమూర్ఖుండైన దృపదుండైనమాత్రమున దావానలంబుతో వైరంబు పెంచుకొనునా? దృపదుండు ద్రోణవిముక్తవజ్రంబులనంత మొందునని తెలియక పోవుట చాల విచారకరము. ఆవైరంబెట్లుకల్గెనో నాకెరిగింపవేడుచున్నాను.

భీష్మ—దుష్టా! పాంచాలాపసద! పాంచాలీనాథుండవైనంతనే గర్వంబా?

ద్రోణు—భూనాయకా! చిన్నతనంబున మాతండ్రి యొద్ద

మేము విలువిద్య నేర్చుట జగద్విదితవృత్తాంతమే. ఆసమయంబున "నే రాజ్యస్థుడనైనవెనుక మీరు తప్పక పాంచాలదేశమునకేతెంచి మావలన సత్కారము పొందవలయు" నని పరిపరివిధంబుల వేడుటచే నేను శిశుసంరక్షణార్థమై గోక్షీరంబుగోరి వానిచెంతకుపోయిన "కౌపీనధారులగు విప్రులకు, మకుటధారులగు భూవరులకు స్నేహంబేకడ!" యని తిరస్కరించె. దాన నయనద్వంద్వమునుండి యవిరళ విస్ఫులింగనివహంబుల గ్రక్కుచు ఖడ్గంబునూడబెరకి భూనాథు జముటెంకికి బంప యత్నించితిని. కాని వాణీశాసను భూసురుడు పలుమారు ప్రార్థించుటచే వాని క్షమించి మీరాజ్యంబున కరుదెంచితిని.

భీష్మ—జ్వలదనలభాస్వత్ పరశుకోటిచే క్షత్రియాటవిని ఛేదించిన జామదగ్న్ని మరచి యీతెరంగున మెలంగుటగాంచ వీనికి వినాశకాలము ప్రాప్తించినదని తలంచెద.

పాండు—కండకావరమున మెలంగుచు రాజ్యమేరీతి చేయగలడు?

భీష్మ—దానికై మనంబున మీరు చింతింపవలదు. మూఢుడు, వివేకహీనుడొనర్చిన నది పరాభవమగునా?

ద్రోణు—అట్లు సైరించుటచేతనే విప్రవంశంబున క్షీణస్థితి ఘటించినది. యేరైన రిపులు పరాభవమొనర్చిన వారి కోణాహుతులుగ నొనర్పవలయు.

పాండు—వానితోనేమిగాని యార్యభరద్వాజునకు క్షేమంబే? తపంబు నిర్విఘ్నముగ జరుగుచున్నదికదా?

ద్రోణు—పాండుభూవరుడు భీష్మాదివీరసహాయంబున ఘోరక్షణంబొనర్చుచుండ తపోవిఘ్నమేరీతి లభ్యమగును?

పాండు—నేటికిసభ చాలింతము (అందరు నిష్క్రమింతురు)

శుభమస్తు—అవిఘ్నమస్తు

ద్రోణప్రతిజ్ఞ

చతుర్థాంకము

ప్రథమరంగము

[ధర్మజుడు, భీముడు, అర్జునుడు, కృపాచార్యుడు, దుర్యోధనుడు ప్రవేశింతురు]

ధర్మ—కృపాచార్యా! ద్రోణచరితంబున మావీనుల నెన్నడు పవిత్రవంతములుగ జేయగలేదే?

అర్జు—ధరాతలవీరవరప్రశంస సేయుమనియా నీయభిమతంబు?

ధర్మ—దానిలో తప్పేమి?

అర్జు—వైరుల నుతించుటన్న స్వబలంబుల నిరసించుటయే. అదియుగాక బాలకులగు మనతో వీరప్రశంస గురువుగారొనర్తురా?

ద్రోణ—ధర్మజా! నీకు ప్రణాధికంబగు కోరికేదైనఁ గలదా? అదియెద్ది?

ధర్మ—

గీ. విప్రులెల్లరు జదువగ ♦ వేదతతిని
వీరవరులెల్ల శాస్త్రంబు ♦ విడువకుండ
ధర్మపాలనచేయుచు ♦ దానమందు
మేఘుబోలగ నివసింప ♦ మెప్పువచ్చు

ద్రోణ—భీమా! నీకోర్కెయేమి?

భీము—

ఉ. శూరుడటంచు పల్కునరు ♦ శోధన జేయగ నాహవంబులో
పోరుచు వానిరక్తమును ♦ పూతగ దేహమునందు బూయుచున్
యేరుజయింత్రు నన్ననుచు ♦ హేలన సేయుచు నాట్యమాడగా
కోరిక గల్గు; లభ్యమవ ♦ కోరికవేఱొకటుండబోదుగా

ద్రోణ—దుర్యోధనా! నీకోర్కెయేమి?

దుర్యో—ఆచార్యా! భూలోకంబున రాజులెల్లరు నాయాజ్ఞ శిరసావహించుచుండ నారీమణులందరు భూలోకమారుడని నుతింప శూరవరులందరు వీరవరుడని దలంప కాలంబుబుచ్చుటే నావాంఛ.

భీము—ఓయీ! వెఱ్ఱివాడా! కదనభీముడు భీముడు వసించియుండ నట్టికోర్కె వెఱ్ఱితలంపేసుమీ!

దుర్యో—ఏల?

భీము—ఏలయా? వినుము. చతుర్భుజంబులబోలి సోదరచతుష్టయంబు తన్ను గొలుచుచుండ దిశాచతుష్టయంబుచే గొలికించుచుండ రాజ్యార్హుండగు ధర్మజుండుండ నీయభీష్టమెట్లు చేకూరు?

దుర్యో—భీష్మద్రోణాది మహారథిక వీరాధివీర సమాశ్రితంబును దుర్యోధనమహారాజకటాక్ష సంచాలితంబు నగు రాజ్యలక్ష్మి యన్యుని—క్షాత్రశూన్యు నేరీతివరించు?

భీము—మున్ను పితామహభీష్ముడేరీతి భార్యాత్రయంబును నృపాలకాననచ్ఛేదమొనర్చి తెచ్చెనో యాతెఱగునను రాజ్యకీర్తుల భీముండు సంపాదింపగలడు.

దుర్యో—నీసత్వమీవెఱుంగక మాట్లాడుచున్నావు? నీవు వచించునది గదాయుద్ధప్రవీణుడగు దుర్యోధనునితోగదా?

భీము—పెక్కుమారులు కందుకకేళీ భీమపాదలుంఠితుండును, గదాయుద్ధ భీమదత్తపరాజయుండగు దుర్యోధనమహానృపునితో వైరి

శ్రోణితపానకాంక్షితుండగు భీముడే పల్కుచున్నాడు

దుర్యో—అట్లైన గదాయుద్ధ మొక్కమారు చవిచూచెదవా యేమి?

భీము—గురుయనుజ్ఞ వాంఛితంబుగదా?

ద్రోణు—బాలకులారా! పరికోరికలు వారు తెల్పవలయును గాని కలహంబుతో బనియేమి?

భీము—ఇందు నాతప్పేమున్నది?

దుర్యో—ఇందు మద్దోషంబుమాత్రమేమి?

ద్రోణు—భీమా! ఇందు దోషంబు నీయదియే.

భీము—ఎట్టుల?

ద్రోణు—దుర్యోధనుండు తనకోర్కె వక్కాణించుచుండ నీవది యసంభవమని నుడువనేల?

భీము—అసంభవమగుటచే.

ద్రోణు—"అయ్యది సంభవమా, యసంభవమా" యని నిండెవ్వరైన నిను ప్రశ్నించిరా?

భీము—అట్లైననది నాదోషంబే.

దుర్యో—దోషంబయ్యును కలహంబున కరుదెంచుచుంటివా?

భీము—నీతో నెవడైన "నిది నాదోషము. క్షమింపు" మని చెప్పుకొనెనా? అట్లు చెప్పినంతనే పౌరుషహీను డెవ్వండు?

దుర్యో—ఇప్పుడేకదా పల్కితివి?

భీము—గురువుగారితో పల్కితినిగాని నీతో "మహారాజా! గదామాత్రసహాయ్యాజితసకలలోక! భీముండ నెట్టులైన నాతప్పు క్షమింపు" డని వేడుకొనలేదుగదా?

దుర్యో—గురువుగారు లేనియెడల నదియే సంభవించు.

ఛీ! ఛీ! మూఢా! నోరుమూయుము.

ఉ. భీముడవీవు శూరుడను ♦ ప్రేలెద విచ్చకువచ్చినట్లుగా
వీరుడవైన రమ్మిదిగో ♦ ప్రేవుల కంఠమునిండ దాల్చెదన్
వారలు ప్రేలనేల యిది ♦ కంజదళాక్షుల నాట్యరంగమా?
పోరుదమీకి ప్రాణములు ♦ పోయెదు రంభనుగూడనిప్పుడే

తే. గీ. వలదువలదంచు గురువులు ♦ వచ్చుగాక
ధర్మజుండు నినుంగావ ♦ దలచుగాక
భీష్ముడరుదేర నీకేమి ♦ పిచ్చియనుచు
జెప్పగా కిప్డు దునిమెద ♦ జేర్పయముని

ద్రోణు—భీమా! గదాయుద్ధంబున నింకను ద్రోణునిమించ లేదని తలంపుము.

భీము—ఆర్యా! మీరీసమయంబున నడ్డంబు నిలుపనేల?

గీ. చెండెదను వాని గావుడు ♦ చేవగల్గ
మీరెగాదుగ దేవతల్ ♦ వీరదైత్య
తతులు మైత్రితో వచ్చినఁ ♦ దప్పదతని
మరణ మాతల యవమాన ♦ మగునుమీకు

ద్రోణు—భీమా! యంతశక్తి నెట్లుసంపాదించితివి? ధర్మజా! యిట్టిసోదరుడుండ గురుశుశ్రూష వాంఛింపనేల?

ధర్మ—(తెల్లపోవును)

అర్జు—సోదరా! ఆర్య ధర్మజుండెట్లు ఖిన్నుడై యున్నవాడో గాంచుము.

భీము—ఈక్షణంబున ధర్మజుం డర్కుండు కానేరడు.

ఆ. వె. అరులబాధలెల్ల ♦ నెరిగియు సైరింప
నర్కుడగునుగాని ♦ యర్కుడగునె?
భీమమర్కమనెడి ♦ కోపలార్కముకిప్డు
యర్కచాపమవడె ♦ యంతమిడగ

ధర్మ—భీమా!

గీ. అగ్రజుడనుగాను నేనది ♦ యగును నిజము
యగ్రసోదరుడీవాడు ♦ వనుచు పల్క
గురుని దూషించి యగ్రజుంపు ♦ కులము కీర్తి
నగ్రజెడౌదువు నాశంబు ♦ నలము జేయు

నీవు దుర్యోధను నంత మొందించెదవొ యతడే నిన్నంత మొందించునో నాకవసరంబు లేదు. గురువరా! పోవుదమా?

ద్రోణు—దుర్యోధనా! వీనితో రణంబొనర్ప తలంపు గల్గిన నిచ్చటనే యుండుము. మేము పోయెదము.

దుర్యో—గురూత్తమా! మిమ్ముల దూషించు నరాధముతో నా కలహంబు?

కం. కలహము గల్గుట మేలగు
కులమును గుణరాజిచేత ♦ బలమున సమమై
చెలమును గల్గెడు మర్త్యుల
కిలలో నుతియింపవలయు ♦ కలహము గల్గన్

కాన నేనును మీ వెంటనే వచ్చుచున్నాను.

భీము—(ద్రోణుని పాదంబుల ముట్టి) గురూత్తమా! క్రోధవశంబున తప్పొనర్చితిని. మీరు క్షమించునంతదనుక మీ పాదంబుల విడువ.

ద్రోణు—ఏమి! గదాదండ మూర్ణిత సకలలోకుండును చతుర్దశ భువన త్రాణశక్తేంద్ర సమబలుండగు భీముండు ప్రళయకాలభీముండు భీరుండు వగిది శిష్యత్రాణసమర్థు పాదంబుల ముట్టుటా!

భీము—కోపదవానలంబున హృదయవంశాటవి ప్రజ్వరిల్లుచుండ ధూర్త వాక్య విస్ఫులింగంబులకు చిటచిట శబ్దంబులకు కొలంతయా. ద్రోణచిత్తంబు దాన కపియునా. వర్షధారలచే దావాగ్ని చల్లారుగాని వజ్రపాతంబున వృక్షరాజిని మఱింత పీడింపదే?

ద్రోణు—భీమమహావాతోద్ధూత ద్రోణద్రోణుండనగు నేనేమి యొనర్పగలను?

భీము—అట్లయిన ద్రోణాసిధారలచే నాశిరంబు దునుమాడబడుగాక.

ద్రోణు—కుమారా! లెమ్ము. నిన్ను క్షమించితిని. మాట మాటకు నీకీ క్రోధంబునకు తావొసంగకుము.

భీము—(లేచి సోదరులవైపు చూచి) ఆచార్యా! యీ దుష్టుడెందులకై జీవింపవలయును?

ఉ. సోదరవర్గమెల్ల నను ♦ జూచెడి మూర్ఖుని క్రోధపూరితున్
మీదయ క్షీణతంగనుచు ♦ మేనరప్రేమను గాంచి తల్లియున్
ఛీ! దరిజేరబోకు చను ♦ చిత్తము వచ్చిన చోటికంచనున్
యెవరి లేకున్నా బ్రతుక ♦ దేల భరింపగ మోహవృద్ధిచే

గురూత్తమా!

ఉ. ఏగతి సోదరుం గనుదు ♦ నేగతి "మూఢుడ నిందలాడితిన్
మీగురు" నంచు వక్కెదను ♦ ప్రేమజనించు సదాన; "మూఢుడా
పో! గురుదూషణంబునకు ♦ మూర్ధము ద్రుంచు వెకార్యమున్" ననన్
వీగుట ప్రాణముల్ సుఖము ♦ వీమట గౌరవమెల్ల చోటులన్

ఓ దుష్టదైవమా! నన్ను నీ తుచ్ఛమానవుల క్రోధపిశాచదాసుని స్వచ్ఛ మహాసీయ రాట్కులంబున—నందున, పాండునృపాల సుతమాణిక్య చతుష్టయంబున—నేల బుట్టించితివి? తక్షణమె దునుముము. దీనికై కంటికి గానరాక దొంగవోలె తనయిచ్ఛకు వచ్చినచొచ్చు నసంచరించు దేవుని యాజ్ఞానుసారముగ బోవు దైవమును గోరనేల? ఓ గదాదండమా! ఏలయింక నన్ను వెనుదీయుదువు?

గీ. గురుని దూషింప లభ్యమా ♦ ఘోరపాప
తతియు సోదరనిక్కార ♦ తాపమెల్ల

భీరుభీముని పాపుని ♦ క్రూరుదుష్టు
శిరము తునియలుగాజేసి ♦ చెందుకీర్తి

(అనిగదనెత్తును ఆలోచించి)

ఆ. వె. పాపిచెంతనీవు ♦ వరలుటదోషంబు
కొంతసీకుగల్గు ♦ కోపజలద
ధారగగ్లైనీకు ♦ దండ్యుండవీవును
పలదుచంపనన్ను ♦ వలదు వలదు

(అని గద విసరివేయును)

ద్రోణఖడ్గధారా! నీకైనను దయలేదా? తత్క్షణమే నాశాయంబు దునుమాడుము.

ధర్మ—సోదరా!

భీము—ధర్మజా! మీభీముండు మీప్రియసోదరుండు ధర్మసదనంబునకేగి చాలకాలమయ్యె. ఈపాతకి గురునిందా వీతపుణ్యసోదర వాత్సల్యుడు జీవచ్ఛవంబై నిల్చియున్నవాడు.

ధర్మ—సోదరా! భీమా! ఏల యీపరితాపము? ద్రోణదయాకటాక్ష వర్షధారా చాతకంబువైతివి.

ద్రోణు—క్రోధంబునకు తానంబాసంగితివని చింతిలితి గాని పూర్వవాత్సల్యమేరీతి బాయగలదు?

భీము—నేటికి నాజన్మ సాఫల్యమైనది. గదాదండమా! నాచేతి నలంకరింపుము.

(అని గద తీసుకొనును)

ద్రోణు—ఇప్పటికే ప్రొద్దయినది. పోదమురండు.

(అందరు నిష్క్రమింతురు)

—:0:—

ద్వితీయరంగము

సభాస్థలము

[ధృతరాష్ట్రుడు సింహాసనాసీనుండై యుండగా సశిష్యుండై ద్రోణుడు ప్రవేశించుచున్నాడు]

ద్రోణు—

కం. ధృతరాష్ట్రనృపతి యీతడు
ధృతరాష్ట్రులబ్రోచుచుండు ♦ ధృతరాష్ట్రుండై
సతతము ధీశనృపాలుడు
ప్రతిపక్షులకెల్లభీత ♦ ప్రజ్ఞానికమున్

ఇట్టినృపాలునకిదియె ద్రోణుండాశీర్వాద మొసంగుచున్నాడు. "నాయనలుగు సోదరసుతు లేరీతి మెలంగుచున్నారు? వారందరు విలువిద్యయందారితేరినవారేకదా? వారివిద్య పరీక్షయొనర్పవలయునని చాలకుతూహలతజనించినది." యని బహువిధంబుల నృపాలుండు ననుగోరె. ఓబాలకులారా! మీరలు కృత్రిమ సంగ్రామంబొనర్చెదరా? లేక లక్ష్యభేదన మొనర్చెదరా?

దుర్యో—కృత్రిమసంగ్రామ మొనర్చెదము.

అర్జు—లక్ష్యభేదన మొనర్చెదము.

(అందరు లక్ష్యభేదనమందురు)

ద్రోణు—కావున లక్ష్యభేదనమే యొనర్పుడు.

(అనియొక బహిఃప్రదేశమున కరుగుదురు)

బాలకులారా! అల్లదె యనతిదూరంబున వృక్షరాజాగ్రంబుపైనున్న శుకంపుశిరమును భేదింపుడు. (కొంతతడవుండి) దుర్యోధనా! నీవు ప్రయత్నించెదవా?

దుర్యో—అగ్రజుండగు ధర్మజుండుండ నేనేటికి?

భీము—అపజయంబు కల్గునను సందియముకల్గుటచే కాబోలు తాను కనిష్ఠుడగుచున్నాడు. తానెంత కనిష్ఠపదవినందినను వీరగణనా ప్రసక్తియందు కనిష్ఠికాధిష్ఠితుడగునె?

దుర్యో—(కోరచూపులుచూచుచుండును)

అర్జు—భీమా! నీవేల దుర్యోధనుని యనేకమారులు తృణీకరింతువు? (నవ్వుచు) అశక్తునకు పదిసార్లు రాదు రావసిన కోపమైనను రాకుండునా?

దుర్యో—అర్జునా! నీ భ్రాతృప్రేమకు సంతసించితిని. మొకట దావానలుపాల్జేసి పిదప నీరుజల్లినట్లుండుగదా? ఈ ప్రదర్శనంబున నేను జయింతురో చూచెదగాక!

ద్రోణు—ధర్మజా! వింటబాణము సంధింపుము. అల్లదే పక్షిని జూచితివా?

ధర్మ—చిత్తము.

ద్రోణు—ఇంకనేమైన గన్పట్టుచున్నదా?

ధర్మ—

గీ. సోదరులగాంచుచున్నాడ ♦ చూచుచుంటి
వృక్షరాజిని పక్షిని ♦ వివిధఫలము
లిచట పూజ్యుల పెద్దలను ♦ నేమి దెలుప
వలయుద్రుంతునె పక్షిని ♦ బాణగతిని

ద్రోణు—వృథాప్రయాసమేల? శస్త్రంబు దుర్యోధనునకిమ్ము.

దుర్యో—(ముందుకువచ్చి) అగ్రజా! విల్లొసంగి నీ భ్రాంతియే తొలంగున పక్షిశిరంబు ద్రుంచి గురునుతుల గాంచునో చూచుచుండుము.

ద్రోణు—భూపకుమారా! లక్ష్యంబు పక్షిపై నుంచితివా?

దుర్యో—మీరును పక్షియు దక్క జగంబుమిథ్యంబు.

ద్రోణు—అట్లైన ధనుస్సు పార్థునిచేతి కొసంగుము.

దుర్యో—(ఆలోచించుచుండును)

అర్జు—ఇంకొకసారి యత్నింపనిండని వేడుచున్నాను.

ద్రోణు—లక్ష్యము చెదిరిన వెనుక లాభంబు లేదు.

దుర్యో—(ధనువొసంగి) అగ్రజులమైన మేమే ఈ రాజసుతులమువ నీవాలకుండా జయముపొందునది. కానిమ్ము చూతము.

అర్జు—గురువరా! ఆజ్ఞయేమి?

ద్రోణు—వింటబాణము సంధింపుము.

అర్జు—మీ యాజ్ఞానుసారముగ.

ద్రోణు—నీకేమి కన్పడుచున్నది.

అర్జు—

తే. గీ. ఖగశిరంబొక్కటే నాకు ♦ గాంచనయ్యె
మిథ్యయయ్యెను సర్వంబు ♦ మిథ్య గాదు
నాత్మయొక్కటె శాశ్వత ♦ మయెడిభంగి
సతుల వేదాంతి విప్రున ♦ కాత్మయందు

ద్రోణు—అట్లైన పక్షిశిరంబు దున్మాడుము.

అర్జు—చిత్తము.

ద్రోణు—తోషము బాలకా తోషము. ఈ భూతలంబున నిన్ను మించు రాకుమారు లేరును లేరు.

"చిరంజీవ యర్జునా యను కరతాళధ్వనులు"

దుర్యో—మల్లయుద్ధప్రదర్శనము వలదా?

ద్రోణు—కాలమా స్వల్పము. కొద్దికాలంబులో సూర్యుడు సంద్రమున మునుంగును.

దుర్యో—అవును లెండు. అర్జున విద్యాప్రదర్శనమునకై యత్నింతురు గాని రాకుమార వీరప్రదర్శనంబునకు కాదుగదా?

ద్రోణు—అట్లైన కానిండు (బిగ్గరగా) ఓసభాసదులారా! భీమదుర్యోధన మల్లయుద్ధ ప్రదర్శనము గాంచుడు. భీమదుర్యోధనులారా! అచ్చటిరంగమందు విద్యాకౌశలము చూపవలయునుపొండు

(నమస్కరింతురు)

ద్రోణు—చిరతరకీర్తియుతౌభవతః మహారాజా! అప్పుడే మల్లయుద్ధవస్త్రములు ధరించి కాయమెల్ల నుప్పొంగ కొద్ది వ్యాయామ మొనర్చి ప్రళయకాల భయంకర ఘనగర్జితము పోల దైవస్మరణ మొనర్చుచున్నారు. ఆశరీరముల చూడవలయునే గాని వర్ణింప నలవి కాదు.

ధృత—ఓ నిరామయా! ఒకక్షణంబు నాకు దృష్టి నొసంగిన యెడల మాసుతుల బలపరాక్రమముల చాకచక్యంబుల చూచి యుందునుకదా!

ద్రోణు—అయినను నాశక్త్యనుసారముగ యత్నించెద. భీముండు భుజస్ఫాలనం బొనర్చినంతనే దేహ ముప్పొంగ దాని తృణీకరింప నెంచి కాబోలు దుర్యోధనుండును భుజస్ఫాలనంబు చేసి కండలు తిరిగిన దేహంబులను చూచుకొని యొండొరుల సమీపించి పాణిగ్రహణంబొనర్చి వలయాకార భ్రమణంబున తిరిగి స్వస్థానంబుల జేరిరి.

ధృత—ఆచార్యా! రోదసీకుహరధ్వని తృణీకరించు నాధ్వని యెచ్చోటినుండివచ్చినది.

ద్రోణు—తిరిగిదుర్యోధనుడు భుజస్ఫాలన మొనర్చుచుండ భీముడు దుర్యోధనుగ్రీవంబున తాడనంబొనర్ప సంభవించిన ధ్వని. అర్జునా గాంచితివా. మదమాతంగములబోలు భీముండును కుంజరతుల్యబలు దుర్యోధనుండు ద్వంద్వయుద్ధ మొనర్చి నేత్రానంద మొనర్చుచున్నారు. దుర్యోధను డతి త్వరితముగ భీము చెంతకరిగి భుజతాడనంబొనర్చి లేడిమీది కురుకు సింహము పగిది వేచియుండ భీమసేనుండును యద్దుల దుర్యో

ధను కనుకూలముగ మార్చుచు మధ్యమధ్య కాలు వానిమీదికి విసురుచుండంబున కప్పర్చుచు కేళీరంగమంతయు తానయై చరించుచుండె.

అర్జు—గురువుగారూ! గాంచితిరా. దుర్యోధనుండు హా తెరంగున పాదంబు విసర భీము డదిగ్రహించి భుజములపైకెత్తి స్వపాదంబున నస్యపాదంబున తన క్రిందపడియు నూర్ధ్వముఖుండు కాకుండ రక్షించుకొనియె. ఆయుద్ధమును గాంచ పోరవలెనని నాకు కోరిక గల్గుచున్నది.

ద్రోణు—అర్జునా! కృత్రిమరంగంబున సోదరులతో యుద్ధం బొనర్చుటయన నిరపాయం బగుటచే భీరుండైన సిద్ధపడును. కొద్దికాలములో నీకోరిక రణరంగంబున తీరునని తలంచెద.

అర్జు—క్షత్రియవంశంబున, అందులో కురుకుల రాకాసుధాకర పాండుభూపాలతనయుండనగు నాకు కలహంబన్న పరమసంతోషము.

ద్రోణు—అర్జునా! కలహంబన్న స్నేహభావముతో మెలగు పితృవ్యసుతులతోను సోదరులతోను కృత్రిమ రణంబొనర్చుటనియా నీ యభిమతంబు. పదునులేని కత్తులగాక నేక రాకుమార శోణిత శోణ కృపాణంబుల కేలదాల్చి నిర్జింపబడితివని పల్కకమున్నె ప్రాణంబుల గొను మహాశూరులతో కలహంబని తలంపుము.

అర్జు—గురుకటాక్షము నాచెంతగల్గినంతవరకీ యసిధారలు సుధాధారలే సుమీ!

ద్రోణు—(ఆతురతతో) మనము మాటలసందున నుండుటచే పరికింపలేదు గాని వారు క్రోధపూరితమానసులై చాతుర్యమునకు తావంబొసంగక కలహించుచున్నారు (బిగ్గరగా) మల్లయుద్ధము చాలించి రండు.

[అంత రక్తసిక్తగాత్రులతో యొండొరుల కోపదృష్టి
చూచుచు భీమదుర్యోధనులు ప్రవేశింతురు]

ద్రోణు—మీకేమైన మతి భ్రమించినదా?

భీము—ఇందు నాతప్పేమియు లేదు.

ద్రోణు—దోషమేదైన సరియే శాంతింపుడు. ఓసభాసదులారా! రాజా!

ఆ. అస్త్రవిద్యయందు ♦ శస్త్రధారణయందు
ప్రజ్ఞ పొందినారు ♦ వైరివరుల
రాజ్యలక్ష్మిగొనుచు ♦ రారాజులై జన
శక్తిగల్గువారు ♦ సంగరమున

అట్టి వీరివి గురుదక్షిణ నడుంగ తలంచితిని. ధర్మజా! సిద్ధముగా నుంటివా.

ధర్మ—ఆర్యా! మీ రెఱుంగని ధర్మంబులేమియు లేవు.

తే. గీ. ఆడితప్పని వ్రతమును ♦ పాడుచేయ
జాల నదిగాక నేదైన ♦ శక్తిగల్గ
గురునియాజ్ఞను నెరవేర్ప ♦ కోరుచుందు
కావ తెల్పుడి వేగంబె ♦ కార్యమేదొ

ద్రోణు—సరియే బాగున్నది. అదియుగాక నీవజాతశత్రుండవు. దుర్యోధనా! నీయభిమతంబేమి.

దుర్యో—

మ. నగలా రాజ్యములా ధనంబ విదుషీ ♦ నారీమణుల్ కోరిరా
నగ కాంతామణులన్ గ్రహింప తలపా ♦ నాకంబులో ధేనువుల్
ఖగరాజున్ భువియందుసిల్ప మనసా ♦ కాంభోజ రథ్యంబులన్
జగతీపాలురు మెచ్చ గోరితిరె నా ♦ శక్తిన్ పరీక్షింపగా
వీటిలో నేదియైన నిచ్చుటకు సిద్ధముగనుంటిని.

ద్రోణు—గురుదక్షిణనే కోరవలయును గాని నీయిచ్చవచ్చినవి తీసుకొనుటయా! భీమా! నీమతంబేమి?

భీము—మీ కోర్కె నెఱుంగనిదే నెరవేర్చు టెట్లు?

ద్రోణు—అర్జునా! నీయభిమతంబేమి?

అర్జు—గురూత్తమా!

తే. గీ. అదియునిదియంచు వేరుగా ♦ నడుగనేల
జీవనంబైననిచ్చెద ♦ చిచ్చునైన
నురికి నెరవేర్ప గోరితి ♦ గురుని కోర్కె
యానతీయుడు వేగమే ♦ మాననీయ

ద్రోణు—(కౌగలించుకొని)

తే. గీ. విద్యయను వారిదంబును ♦ వేసవేరు
తలములందునగురిపింప ♦ గలుగుఫలము
మారుచుండెడి యనుమాట ♦ మరువనగునె
నేటిసన్మార్గవర్తిత ♦ నీతివలన

చ. ద్రుపదుడు నేను విద్యలను ♦ దివ్యబలుండు నొసంగ నేర్చుచో
నృపుడొకనాడు పల్కె తన ♦ నేలకురమ్మని కష్టమబ్బుచో
నపుడు సరేయటంచు సమ ♦ యంబరుదేరగ ధేనుకాంక్షినై
నృపునిగనంగ విప్రుడవు ♦ నీకును నాకును మైత్రిలేదనెన్

అర్జు—అప్పుడు మీరేమంటిరి?

ద్రోణు—సరియే నీవునన్ను మరచినటుల నటించి పరిభవించితివిగాన మత్శిష్యమూలంబున ప్రతీకారంబొనర్తు నని పల్కితిని. నీవె మత్ శిష్యుండవు.

అర్జు—వాని ఖండించుమని యెదరా? ఖడ్గమా! గుర్వాజ్ఞయగువరకు కోశంబున దాగియుండుము.

ద్రోణు—

తే. గీ. కదనమందునబట్టి యు ♦ రదమున
నిల్పినాచెంతజేర్పగ ♦ నీతిగరపి

విప్రభావము తెలియునా ♦ వెడలుమంచు
పంపుటే కోర్కె వేరుగా ♦ పరగలేదు

అర్జు — అట్టులైన నిప్పుడేపోవుచుంటిని

భీము — ఆచార్యవర్యా!

తే. గీ. అరిశిరంబుల దున్మాడి ♦ యధమనృపుని
బంధితుని జేసి తెచ్చుటే ♦ పాటిపనియొ
దక్షిణయటన్న నిదియంచు ♦ తలచునేవడు
దానిచేయగ లేమొ యు ♦ ద్దామరుషను

అర్జునా! నేనుండ నీకీ శ్రమెందులకు? ఆచార్యా! నన్ను పంపుడు.

దుర్యో —

మ. ఒకభూపాలుడు విప్రవంశతిలకున్ ♦ యోధుఁ సురూపున్ మిమున్
యొకసక్కెంబులనాడెనంట దునుమన్ నీన్ని ♦ పంకమగ్నాత్ముని
సకలక్ష్మాసురచూడమాణికగురూ ♦ శంకింపగానేల నా
వికలాత్ముఁ వధియింతునాజ్ఞనిడరే ♦ వేగంబె నేపోయెదన్

తే. గీ. చంపవలదన్న బంధింతు ♦ చనటివాని
దూరవలదన్న భూపల ♦ గౌరవింతు
రథమునందు నిల్పెద ♦ రథికుడగుదు
వేగవుత్తెంచుడని నేను ♦ వేడుచుంటి

ద్రోణు — అర్జునా! ఏమనియెదవు?

అర్జు —

తే. గీ. సోదరులు వైరిబంధించి ♦ యాదరమున
తెత్తుమంచును పలుకాడ ♦ చిత్తమందు

పోవవలెనన్న యాశలు ♦ పొడముచున్న
వెడలజాలను వారిని ♦ వెడలనిండు

ద్రోణు — కౌరవులారా! మీరుపోయి వానిబంధించుకొనిరండు

(అందరు నిష్క్రమింతురు)

తృతీయరంగము

[ద్రోణుడు, భీముడు, అర్జునుడు ప్రవేశింతురు]

భీము — ఆచార్యవర్యా!

ఉ. నేటికి యుద్ధమబ్బనని ♦ నేను ముదంబును జెందపంపిరే
పోటుతనంబునందునను ♦ పోలని కౌరవనాథు వైరితో
సాటియె ప్రాణమున్న యెడ ♦ సౌఖ్యము చెందెదమంచు పారడే
ఘోటకనాగ వైరిశిర ♦ కుంజములన్ పెకిలించు నేగుచూ

అర్జు — అట్లు సోదరుని తృణీకరింప నీకు న్యాయముకాదు.

ఉ. కౌరవవంశమాత్రలము ♦ గాంచెను విద్యలు ద్రోణుప్రీతిచే
వీరరసంపుతానముగు ♦ వీరుడు భీష్ముడు తాతయౌకదా
పోరున తుచ్ఛభూపతిని ♦ మూర్ధవిహీనుని చేయలేడొకో
మీరు వచించు వాక్యములు ♦ మేదిని నవ్వ జనింపచేసెడిన్

భీము — అర్జునా! కొద్దికాలంబులోనె నీవు గాంచగలవు.

అర్జు — అటులైన దృపమందు రెండుదోషంబులకుదండ్యుండగు.

భీము — ఏమి?

అర్జు—గురునిందయొకటి. భ్రాతృపరాభవము రెండు.

ద్రోణు—అరరే! దుర్యోధనపరిపాలితసేవకుండు రక్తవసనంబుల మహావేగంబుతో వచ్చుచున్నాడు.

[అంతట అశ్వసేనుడు యథోచితముగా ప్రవేశించును]

అశ్వ—(ఆతురతతో) గురువర్యా! రక్షింపుడు! రక్షింపుడు!

ద్రోణు—ఏమి? అశ్వసేనా! దుర్యోధనబలరక్షిత సేవకుం డీ తెరంగున నన్నభయంబు వేడ గతంబేమి?

అశ్వ—ఇంక నెక్కడదుర్యోధనరక్షణ!

ద్రోణు—ఏమల్లనుచుంటివి?

అశ్వ—పరబలవిజితుండై మిమ్ముల గాంచుటకు సిగ్గు జెందుచున్నాడు.

భీము—కౌరవశతంబునకు సేమమేకదా?

అశ్వ—చిత్తము.

అర్జు—రణవృత్తాంతము నీవుచెప్పగలవా?

అశ్వ—చిత్తము. ఇచ్చట గురుమాజ్ఞగొని నారాచాది శస్త్రాస్త్రసంపాదన మొనర్చి రథ, తురంగ, చరణ, వాజి చతురంగబలంబులతో దుర్యోధనరాకుమారుండు సోదరులు తన్నుగొల్వ పాంచాలదేశంబునరిగి వైరిపుటభేదనపాటవనినాదంబుల పటలభాగంబెల్ల బ్రద్దలగునటుల చెలంగ పాంచాలసైనికకంఠనాళరక్తపానాభిలాషులై కాల్బలంబు స్వప్రతాపదర్శనకాంక్షులై ద్రాక్షారసపాన భ్రష్ట ధీయుతులై యొండొరుల నుత్సాహవాక్యంబుల పల్కరించుచుండ దుర్యోధనరాకుమారుడు సింహనాదంబొనర్చె. అంత ద్రుపదుండును బాలకుండొండు తనతో కలహంబున కరుదెంచె నను వార్త విన్నతోడనే ప్రళయకాల

రుద్రరూపంబుదాల్చి స్వబలంబుల దోడ్కొని రణరంగంబున కరిగె. వానిగాంచినంతనే నయనవిస్ఫులింగంబుల గ్రక్కుచు "ఓరీ! పాంచాలా పసదా! నీవురా లోకమాన్య చతుర్దశభువనైకధనుర్ధరుని ద్రోణుని దూలనాడితివిగా? ఇల్లిదె ద్రోణశిష్యుండరుదెంచెరమ్ము" అని దుర్యోధనుండుపల్క నృపుండును "మాటలతోనేమి? మూఢా!" యని శస్త్రవర్షంబు వానిపై గురిపించె. అంత దుర్యోధనుండు వానిశస్త్రంబుల ఖండించి "మూర్ఖా! నీకుశలత ఇంతయేనా? చూడుము నాబలం" బని వివిధశస్త్రంబుల నుపయోగించె.

ద్రోణు—తరువాత? తరువాత?

అశ్వ—తరువాత నోయాచార్యా! ఒకశరంబుననే యిర్వురు నొండొరుల సారథులం ద్రుంచుకొని ఖడ్గయుద్ధమునకై కడంగిరి.

ద్రోణు—తదనంతరము?

అశ్వ—వీరిర్వురు ఖడ్గయుద్ధంబునకు సిద్ధంబైయుండ సైనికు లెల్లరు రాకుమారుల కౌశల్యము వీక్షింప నెంచుచుండిరి. అట్టితఱి దుర్యోధనవీరుండు ఖడ్గంబుతో నొక్కవ్రేటు వేయ దానిచేనంత మొందెనని తలంచుటచేగాబోలు పాంచాలసేనాముఖంబున కళసన్నంబయ్యె. అట్టితఱి కౌరవసేనా సముద్రఘోషంబులు మెండయ్యె. ద్రుపదుండు వ్రేటు తప్పించుకొని కురుకుమార మకుటంబుపై ఖడ్గంబువైచె. హా కుమారా యను నార్తరవంబులు కురుసేననుండి వెల్వడ పాంచాలసేన జయ ద్రుపదా యను కరతాళంబులొనర్చె. మకుటభ్రష్టత్వముచే రాకుమారుడు కోపంబు పెచ్చుపెరగ నోరిమూఢా మకుటంబున కత్తిపడినంతనే జయంబులభించినదని తలంపవలదు. ఈసారి నీప్రాణంబు రక్షించుకొనుమని సింహంబుపగిది మీదికురుకఁ ద్రుపదుండు వైరిశిరస్రవచ్ఛోణితంబున కాలు జారుటచే తన్నురక్షింప నశక్తుండై వైరి కృపాకటాక్షపాత్రుండయ్యె.

ద్రోణు—రాకుమారుడేమియొనర్చె?

అశ్వ—భూపాలుండు నవ్వుచు "మూఢా! బాలకుదాడినుండి రక్షించుకొనలేని నీవా ద్రోణు తృణీకరించుట తెమ్మ పోయి ద్రోణ పాదకమలంబుల శరణంబు పొందుమని పల్కె. ద్రుపదుండు స్వస్థానముజేరె దుర్యోధను బారద్రోలె.

భీము—ఛీ!

తే. తగును వైరినితెచ్చెద ♦ తప్పకుండ
ననుచు పోయెను తెచ్చెగా ♦ కపయశంబు
జీవములదాల్చి గురుపాద ♦ సేవజేయ
గోరుచున్నాడు భూపాల ♦ కులమునందు
పుట్టి గౌరవమంతయు ♦ బూదజేసె

దుర్యోధనా!

కం. కౌరవ వంశజుడొక్కడు
వైరుల చండాడలేక ♦ భీరునివగిదిన్
పారడె యనగా ప్రాణము
పారదె మమ్ములనువీడి ♦ పౌరుషహీనా

అర్జు—గురూత్తమా!

ఆ. వె. రిపులచేత చావో ♦ రిపుల చంపుటో
గాక భీరువగిది ♦ కాలిబలము
చూపనేల బ్రతుకు ♦ నూకుడై యాతడు
నెటుల చూపనగును ♦ హీనముఖము

ద్రోణు—కుమారులారా! రణపరాజితు నాకేలిగ దూరుట భావ్యంబుకాదు. అదుగో క్రీగంటిచూపుల సోదరుడు వచ్చుచున్నాడు.

[దుర్యోధనుడు—ప్రవేశము]

దుర్యో—

ఉ. ఏటికి ద్రోణదక్షిణను ♦ నిచ్చెదనంచు వచించినాడ నే
నేటికి పార్థు డేగదను ♦ నీవు గృహంబున నుండుమంచనన్
పోటుతనంబు చూప తల ♦ పోసితి వైరుల చెండనెంచితిన్
పోటుతనంబువీడి రిపు ♦ పూషణరస్మికి బాగి వచ్చితిన్

మ. గురువా భీరునిగా తలంచు సఖులా ♦ కోపింత్రు విద్యావిధుల్
పరగన్ సేర్చియు చూపలేదను నా ♦ పార్థుండు హేలాగతిన్
వరకోదండనిధీ యటంచు పలుకున్ ♦ భావంబులో చింతలన్
భరమై నోచెడి ప్రాణముల్ నిలుపగా ♦ భాగ్యంబు పోనాడుటల్

ఇంకను గురుమతంబు తెలియమి వాని సమీపించెదను.

ద్రోణు—బాలకా దీనికై చింతింపకుము. అర్జునా! పోయి వైరినిబంధించి తెమ్ము.

అర్జు—చిత్తము. (అని గురునకు నమస్కరించి పోవును)

(అందఱు నిష్క్రమింతురు)

శుభమస్తు—అవిఘ్నమస్తు

ద్రోణప్రతిజ్ఞ

పంచమాంకము

ప్రథమరంగము

కదనభూమి

[ప్రవేశము—అర్జునుడు, ద్రుపదుడు]

అర్జు—ద్రుపదభూపాలా!

తే. గీ. వలదు సైనిక రక్తంబు ♦ పారభువిని
వలదు హయరాజి నరకళే ♦ బరములెల్ల
భూమి పొర్లాడ గృధ్రముల్ ♦ పొడుచుచుండ
వలదు రమ్ము మాగురుజేర ♦ చలమదేల

ద్రుప—బాలకా వేదవిప్రుండు నీకు గురువా.

అర్జు—మూఢా! రాట్కులకళంక!

ఆ. వె. సుతుడు జనకుడనగ ♦ సూక్ష్మభేదముగల్గు
కాయమొకటిగాక ♦ కలుగ వేరె
సుతునిరూపుగాంచు ♦ నతులతపోనిధి
నెటుల భంగపరచి ♦ తీవు మూఢ

ద్రుప—బాలకా నీకింకను ప్రపంచకమన నేమొ తెలియదు.

కం. కౌపీనధారి విప్రుడు
భూపతి నాతోడ నేల ♦ పొందున్ చెందున్
జాప రహస్యము లెరిగిన
భూపతి కాగలడె నాతొ ♦ పోరగ సమమై

అర్జు—ఏమి నీతో సముడు కాలేడా?

ఆ. వె. విద్యలందు సతని ♦ పేరు లోకములెర్గు
రాజ్యకాంక్షగల్గ ♦ రాజతతుల
శిరములెల్లద్రుంచి ♦ చేకొను ధరనెల్ల
ద్రోణుడనగ వైరి ♦ ద్రోణుడెరుగు

ద్రుప—నాతో సముండైన కదనంబున కన్యుల వాంఛింపనేల?

అర్జు—మూఢా! వినుము. తుచ్ఛభూపాలుండవగు నిన్నుజయించుటకు మద్గురుకరస్థచాపముకూడ శ్రమబొందవలయునా?

ఆ. వె. గడ్డిపోచతోడ ♦ కలహంబుగల్గిన
ఖడ్గరాజివేల ♦ గడ్డపార
లేల నఖముచాలు ♦ మూలంబుతోలాగ
నటులెయుంచునెంచ ♦ నగునునీకు

ద్రుప—అటులైన నీవు నఖసమానప్రతాపుండవా!

అర్జు—అప్రస్తుతప్రశంసతో పనియేమి! అనతిదూరంబుననే గాంచుము. ఎట్టుల పూతరాజపుత్రకులోద్భవ రాకుమార కళేబరంబులు ప్రేతసంస్కారవిహీనంబులై విలసిల్లుచున్నవో. దీనికి కారణమేదో తెలియునా?

ద్రుప—దుర్యోధనపలాయనమునకు, దీనికి, నీగురువే కారకుండు

అర్జు—సీచా! బాలకృపాణఘాటికాగలేక వాని కృపాకటాక్ష

ధారల పాత్రుడవైన నీది యొక బ్రతుకే. రెండువిషయములు నీవాలోచింపవలయును. ద్రోణదర్శనమా! యమదర్శనమా!

దృప—

ఆ. వె. ద్రోణదర్శనంబు ♦ దూషింత్రు పెద్దలు
జీవ రహితమాంస ♦ జీవనమున
నట్టి ద్రోణదృష్టి ♦ నెట్టుల గోరుదు
వలదువలదు శుభము ♦ పొరుదాన

అర్జు—నీ తెలివింతకన్న నెక్కుడుగ నుండునని యే తలంచితిరి! ద్రోణుండన నెవ్వరో చెప్పెద.

సీ. దుష్టనృపాలురన్ ♦ దుష్టమాంసములాగ
ద్రోణుండు మద్గురు ♦ ద్రోణుడరయ
శిష్టభూసురవంశ ♦ చేతోముదంబిడ
ద్రోణుండు మద్గురు ♦ ద్రోణుడరయ
శాస్త్రాస్త్రసస్యముల్ ♦ సంతోష మొందగ
ద్రోణుండు మద్గురు ♦ ద్రోణుడరయ
గురునామస్మరణంబు ♦ కూళ్ళవై మరువంగ
జీవనగ్రహణాన ♦ చేవగల్గ
తే. గీ. ద్రోణుడగుగాదె మద్గురు ♦ ద్రోణుడరయ
నేటికీరీతి పలుకులు ♦ హీనబుద్ధి
రంగ రంగంబె తెలిపెడి ♦ లలితకీర్తి
యుతుడు ద్రోణుడొ ద్రుపదుడొ ♦ యోర్వగల్గ

దృప—కదనరంగమె కావలయునా? అట్లైన నొక్కటరి గృహంబునకేగి కడసారి మాతాసోదరుల గాంచిరమ్ము.

అర్జు—నన్ను పాంచాలభర్తగా నెంచితివా? ఎన్నడైన కురువంశంబున రణవిముఖు గాంచితివా?

దృప—ఎన్నడో యననేల? ఒక క్షణంబునకు పూర్వమే కదా నీ సోదరుండు దుర్యోధనుండు పారె

అర్జు—మూఢా!

ఆ. వె. గురుడు బద్ధు నన్ను ♦ కోరను చంపక
కోపవహ్ని చేత ♦ గురునియాజ్ఞ
దాటి చంపకోర్కె ♦ తలపుకుదట్టగ
నాజ్ఞ పొందిచంప ♦ నరగెనవతను

చ. నిలునిలు పారిపోయినను ♦ నిన్ వధియింప ననుజ్ఞ లేమిచే
చలమును బూని బంధితుని ♦ సద్గురుపాదతలంబు జేర్చెదన్
లలితవిభుండుగా చెదని ♦ రంగమునందు సహాయమిచ్చినన్
బలిమధనుండు గాచినను ♦ బంధనతప్పదు నేడు మూఢుడా!

దృప—

తే. గీ. ముక్కుపచ్చలారని ముద్దు ♦ మోముచూడ
నెల్లు కాలుని బొంకిలో ♦ నిల్పుదంచు
నింతవర కూరకుంటిని ♦ చింతవీడ
కదనమందున దున్మెద ♦ కాచికొనుము

అర్జు—అట్లైన నా ప్రతిజ్ఞ వినుము. సురాసురులన్యోన్యకలహంబువీడి నిన్ను గావ నరుదెంచినను రథంబునకు బంధించి గురుచరణంబులనిల్పెద.

దృప—అట్లైన మల్లయుద్ధంబున కా సముద్రదేశమునకు బోవుదము

అర్జు—సరే. సారథీ! నీవు రథచోదనకై సిద్ధముగానుండుము.

సార—చిత్తము.

(అంత ద్రుపదార్జునులు నిష్క్రమింతురు)

సారథి—(కొంతదూరము నడచి)

అరరే! నిర్దయుండై బాలకపౌరుషంబునకు మెచ్చక మకుటంబుపై నెంతదెబ్బ నొసంగె. మూఢా! ఛీ! యేమిపని చేసితివి?

ఆ. వె. బాలకుండు మిగుల ♦ ప్రావీణ్యమును జూపి
మెప్పువడసె ద్విజ ♦ మిత్రులెల్ల
పువ్వువృష్టిగుప్ప ♦ నిష్ఫలపౌరుష
మేలమూవనివు ♦ భీరుపగిది

(సంతోషముతో) నీతల్లియే వీరమాత. మకుటంబున ఖడ్గఘాతంబబ్బునని తలంచుటకొంచమావలకుజన ఘాతంబు వ్యర్థమయ్యె. దాన ద్రుపదుఖడ్గంబు తునియలుగా భేదించితివి. కోపంబున నయనంబు లెఱ్ఱవార పాంచాలవిభుండును గద గ్రహించి శిరంబు చూర్ణింప యత్నించుచుండె. నీచా! మల్లయుద్ధంబని పల్కి గద గ్రహించితివేమి? భీముండితరియుండెనా నీప్రజ్ఞ తెలిసియుండును. (గంతువేసి) సమయంబునకు భీముడే వచ్చినాడు. మాటలతో పోటుమానిసులకు పనేమి? భీమద్రుపదులు గదాయుద్ధంబునకు డీకొనినంతనే యర్జునుండు నిశ్చలదృష్టితో వారివంక జూచుచున్నాడు. మారుతనయా! యీదెబ్బతో వానిశిరంబు చూర్ణమగును. గుర్వాజ్ఞయు నీసోదరప్రతిజ్ఞయు వ్యర్థమయ్యెనే! (తిరిగిచూచి) యెంతచమత్కారముగా తప్పించుకొంటివి! ద్రుపదా! వైరినగు నాచే మన్ననలు గొనుటచే నీవు ధన్యుడవు.

(తెరలోనుండి)

ఆ. వె. శస్త్రహీనునన్ను ♦ శస్త్రంబుకేల్దాల్చి
సోదరద్వయంబు ♦ శూరగతిని
పోరధర్మమగునె ♦ పోరంగకోర్కుండ
శస్త్రమిచ్చిరండు ♦ సరసులైన

మాయిరువురిలో నేరితో కలహింతువు?

అర్జునునితో.

అట్లైన సరే.

సార—కనుమూయునంతలోనే ద్రుపదు శస్త్రవిహీనుచేసి కేశకర్షణంబున నరుదెంచుచున్నాడు.

[అంతట అర్జునుడు యథోచితముగా ప్రవేశించును]

అర్జు—

ఆ. వె. ద్రోణశిష్యులనగ ♦ తులువలు కోదండ
మార్మమెరుగ తేరు ♦ మనలగెల్వ
లేరటంచుతలుప ♦ మరిచిచూడ తెలియు
ద్రోణుడధికబలుడో ♦ తుచ్ఛబలుడో

సారథీ! వీని రథమున బంధింపుము.

సార—మీయాజ్ఞానుసారముగ......

అర్జు—వలదు వలదు. నేనే యొనర్చెదను.

(చేతులుకట్టుచు)

ఆ. వె. పూజ్యభూమిసురుల ♦ పూజింపనొల్లక
ధనమదంబుచేత ♦ తప్పుదారి

జొరగధర్మబాధ ♦ వరతషిసిరితి
ననుచు తెలిసికొనుము ♦ మనుజనాథ!

ద్రుప—(కన్నులనీరునించును)

అర్జు—

తే. గీ. గురులమరచిన పాతక ♦ ఘోరనరక
ప్రాప్తి కన్నీరపోవునె ♦ బాలిశుండ
వెలదివిధమున కన్నీరు ♦ విడిచినంత
పార్థుకృపపొందశక్యమే ♦ సార్థమగునె

ద్రుప—అర్జునా! నన్ను దయజూడుమని నేగోరుటలేదు.

ఆ. వె. గురునిచెంతసిల్వ ♦ కోరను చంపుము
ఖడ్గధార నీకు ♦ గలుగుసుఖము
నాకుసుఖముగలుగు ♦ నాకువంశజకీర్తి
గనెదునీవువేరె ♦ కామమేది

అర్జు—నిన్ను ద్రోణు చెంతకు గొనిపోవుదు. అదియే గుర్వాజ్ఞ.

ద్రుప—(మాట్లాడడు) (నిష్క్రమింతురు)

—0—

ద్వితీయరంగము

[ప్రవేశము, ద్రోణుడు, దుర్యోధనుడు]

ద్రోణు—దుర్యోధనా! అర్జును డింతదనుక రాకుండుటచే నామనంబు వ్యాకులత జెందుచున్నది. అర్జునపరాభవంబుకల్గునా?

దుర్యో—ద్రుపదబలమపరిమితంబు. వానికౌశల్యము నాకాశ్చర్యభీతిదాయకంబయ్యె!

ద్రోణు—అర్జుననకే పరాభవంబైన పాంచాలవంశంబు ద్రోణ కోపానలంబున భస్మీపటలంబుకాగలదు.

దుర్యో—అర్జును డింతదనుక రాకుండుటచే నా మనంబు కూడ వ్యాకులతజెందుచున్నది. కౌరవవంశ పరాభవానలంబు చల్లార్ప నర్జునుం డర్జునుండని తలంచితిని.

ద్రోణు—అదిమే అర్జునశంఖరవము. శిష్యా! నీవొక్కరుం డవే వీరుండవు.

[ప్రవేశము—ద్రుపదసహితార్జునుడు]

అర్జు—

మ. ఇదిగో మీరలు కోరినట్టి మనుజుం ♦ డీతండె గర్వంబునన్
యెదలో మీగురుతానమున్ గనక నీ ♦ హావార్ధిలో మున్గుచున్
వద పొమ్మంచు సభాతలాంతరములో ♦ భాషించెగా దానికై
నిధనంబీయగ కోరినాడ గురువుల్ ♦ నేరంబు సైరింపరే

(ఖడ్గముపైకిలాగి)మూఢా! గురుపాదంబులకు నమస్కరింపుము. లేనియెడల వధించెద.

ద్రోణు—ఎవ్వరడి! ఎన్నడు నీకుమారు నీప్రదేశంబుల గాంచ లేదె! రాకుమారా! ఎవ్వడవు నీవు? ఇచ్చటకు రాగతంబేమి?

ద్రుప—(మాటలాడడు)

ద్రోణు—అర్జునా! ఈతడెవ్వడు?

అర్జు—పాంచాలవిభుండు

ద్రోణు—అర్జునా! నీవుకూడ ననృతంబు లాడుచుంటివా? ఇతడు ద్రుపదుడా! అటులైనచో:—

మ. మదమాతంగము లేడ వైరిమథనుల ♦ యూథ ర్తతుల్యాల్ మహా
బుధుతేకీవనితా కుచంపుకుచులన్ ♦ భోగంబులన్ నకముల్

సిధనంబందగ మత్తుచందమనగా ♦ నేత్రంబులన్ శ్రోణితం
బెదజిమ్మన్ దిరుగాడుగాయకులు ♦ సామీప్యమ్ముఁ లేరుగా

ఓ రాజా!

శా. ఏరీ వీవనవీచు కాంత లెపుడున్ ♦ యీహాన్నినున్ ముంపగా
యేరీ మాగధవంశజుల్ నృపసుతున్ ♦ యెల్లప్పుడున్ మెచ్చగా
ధీరావైరి మదేభసింహయనుచున్ ♦ ధీవాక్యముల్ పల్కఁగా
నేరీ పండితులేరి కావ్యరచకుల్ ♦ యేరీ మహామాంత్రికుల్

ద్రుప—భూసురవంద్యా! ఏల వృథాగ మాటలతో నన్ను జంపుచుంటివి.

ద్రోణు—ఎవరుమీరు? ద్రుపదమహారాజులా! పేదవిప్రునన్నా భూసురవంద్యా యని పిల్చుట

అర్జు—మాటలతోపనేమి. గురువునకు నమస్కరింపుము

ద్రుప—సమీపింప

ద్రోణు—

కం. కౌపీనధారి పారుడు
భూపాధికుమెప్పుపొంద ♦ పోలునెజగతిన్
భూపాక్షత్రియు నోకోఁ
నాపాదములేలముట్ట ♦ నతనికి తగునా

అర్జు—గురూత్తమా! పండతెరంగున మీకటాక్ష వీక్షణల గోరుచున్న నీమూఢుని క్షమించుడని వేడుచున్నాడ.

ద్రోణు—ఓ రాజా!

ఆ. వె. శక్తిలేక కాదు ♦ చంపక వీడుట
ప్రాణహింసజేయ ♦ భయమెసుమ్ము

నిన్నుగాచె విప్ర ♦ నితని చూచితె
సుప్తసింహభాతి ♦ జనునుమహిమ

ద్రుప—

తే. గీ. భూసురద్వేషబలమున ♦ పొరలుగల్గి
కన్నుగానక తిరుగాడు ♦ ఖలునినన్ను
పొరలు తీసితి పింకను ♦ గరువమొల్ల
వీడిసెలవిమ్ము జనియెద ♦ వీరవర్య

ద్రోణు—

ఆ. వె. భృగుమహర్షిగల్గె ♦ నిగమాధిపతియంచు
వానికొక్కసుతుడు ♦ వరలెనంచు
యతనినీవు పూజ్య ♦ సధముగానెంచితి
వనుచుమరచినావె ♦ మనుజనాథ

అర్జు—ఇప్పటికైనను బుద్ధిగల్గి మాగురుపాదములబట్టి నేరము మన్నింపుమని వేడుకొనుము.

ద్రోణు—మహారాజు నావిధంబున బాధింవనేల? రణంబున పరాజితుండైనను క్షత్రియకులోద్భవజాతావలేపుండుగాన దాని కిచ్ఛగించడు.

అర్జు—పూజ్యభరద్వాజపాదంబుల బట్టలేదే? గురురూపులగు మీపాదంబులుబట్టదోషంబేమి?

ద్రోణు—అప్పుడు బాలకుండగుటచే తెలియక భూసుర కపట వాక్యంబులకులోనై నమస్కరించె. ఇప్పుడన్ననో, సకలభూనాయకుండు, సర్వజ్ఞుండు నాకు నమస్కరించునా? భరద్వాజుం డరుదెంచిన యన నమస్కరించడు.

అర్జు—(ఖడ్గములాగి) మూఢా!

తే. గీ. గురులమరచినపాతకి ♦ కూళనీవు
బ్రతికియుండిన ధరణికి ♦ బరువుగాన
నిన్నుదునుమాడ పాపంబు ♦ నేరదబ్బ
బంధితుని జితువిగతాస్త్రు ♦ పాపికూళ

గురూత్తమా! మీయాజ్ఞయేమి?

ద్రోణు—అర్జునా! నీకేమైనపిచ్చుగల్గెనా? యాతండు నన్ను మరచినను చిరకాలమిత్రుండగుటచే పాదస్పర్శనంబు నేకోరను. ద్రుపదా! నిన్ను క్షమించితినిపొమ్ము. విప్రకలహంబు లభింపకుండ జాగ్రత్తగా మెలంగుము.

ద్రుప—మిత్రమా! నేనుపోయెదను. నాతప్పులు క్షమింపుము.

ద్రోణు—సరియే. పోయిరమ్ము. అర్జునా! మనకై మీతండ్రి గారు వేచియుందురు. పోవుదమురమ్ము.

(ద్రుపదునుతప్ప అందరునిష్క్రమింతురు)

ద్రుప—కట్టా! ప్రపంచకంబునందలి రాజలోకంబెల్ల పాంచాలదేశం బస్త్రవిద్యకు ఘనంబని పొగడుచుండ మందుడనగు నాజన్మచే స్వచ్ఛయశంబువీడి కళంకముపొందె. కాయకష్టంబులకోర్చి భరద్వాజుచెంత నేర్చిన విలువిద్యయంతయు బూడిదపోసిన పన్నీరుతెరం గయ్యె. ముక్కుపచ్చలారని బాలకు కదనరంగంబున జయింపలేని నా జీవనంబేల? రాజలోకంబున నింక నేతెరంగున తలనెత్తుకొని తిరుగువాడ? వందిమాగధులు "సకలవైరిమదేభసింహా" యనిస్తుతింప కొఱవి కాల్చిపెట్టినట్టులుండునుకదా! "వీరవర" యని ప్రజలు స్తుతులొనర్చిన నర్జునవిగ్రహంబు నన్ను బంధించుసమయంబున వీరరసంబుదాల్చిన యాయర్జునవిగ్రహంబు గన్నులగట్టినట్లు గన్పడుచు నీ వీరప్రతాపశిఖి కర్జునంబై వెలుగుచుండ నేతెరంగున నామనంబునకు శాంతిగల్గును? ఇంకనేను పాంచాలదేశంబునకు—వీరభటసేవితంబై, వైరిజనహృదయ

పుటభేదనంబై తనరారుదేశంబునకు—నేపోజాల. పందనై భూసురునకు కైదోయిసంధించి ప్రాణంబులకాసజెంది యరుదెంచిన నన్ను సామంతులు తృణీకరింపరే! క్రోధవహ్నిచే రిపు నృపుల తృణీకరింప నర్జునపరాభవంబు మరచినావే యని హేళనచేయుదురు. ఛీ! జీవము దాల్చియుండనేల? ఓప్రాణములారా! క్షత్రియవంశజకాయంబులో నివసించుచు శూరవరులమధ్యంబున పెరుగుచు నవమానాస్పదకాయంబున—యీ తుచ్ఛనృపాలకాయంబున—బాలకక్రోధవహ్ని శలభంబున—నివసింప నికనుకోరనేల? వీడిపొండు. సంసర్గమున దోషగుణంబు లలవడుటచేగాబోలు! నీకవమానపూరితకాయంబున నిల్వ కోర్కెగల్గె, జీవరహితప్రాణంబులతో కంటికి గానరాక సకలహింసల మానవకోటి పాల్పడజేసిన ప్రాణంబులతోనేల. క్షాత్రమా చాలును చాలు. దేనిచే సకలంబు సాధ్యమని తలంచితినో దేనిచే సకలసామంత నృపాల మకుటరత్నంబులు పాదస్పృశ్యచే తపస్సంపన్న విప్రుల కూడ తృణీకరించితినో—అట్టిక్షాత్రంబు వ్యర్థమయ్యె, కాన నేచేయునదేమి? ఎన్నడైన నర్జునకు ప్రత్యపకార మొనర్చగలనా? ఇం దర్జునదోషమేమున్నది? గురుదక్షిణ ద్రోణుండు కోరుటచే యతడట్లొనర్చె. ఓమూర్ఖా! అర్జునా! సాటినృపాలుడని కొంచెమైన నాలోచింపకొక్క భూసురుండు గురునామకుండు గోర నన్నవమానపర్చెదవా? నీతండ్రికి నాకు గల్గు మైత్రినైన తలచితివా? ఇందు నీదోషమేమున్నది. ఇందుకు ద్రోణుడే కారణము. కాన వాని పరాభవించుటకై శంకరుగూర్చి తపంబొనర్చి వరంబు గొనియెద. వలదు. వలదు. అతండు శిష్యుచే నన్ను పరాభవించె గాన శంకరవరప్రసాదమున సుతుబడసి వానివలన ద్రోణకాండాసంహారణంబొనర్చెదను.

(నిష్క్రమించును)

—:0:—

తృతీయ రంగము

[ప్రవేశము—బ్రహ్మ. ద్రుపదుడు తపముచేయుచుండును.]

బ్రహ్మ—ద్రుపదా! నీతపంబునకు చాల సంతసించితిని. వరంబు లేవైన కోరుము.

ద్రుప—(కన్నులు తెరచి) ఓ యచరాచరసకలజీవ సృష్టికర్తా

తే. గీ. నీవె హవ్యము హోతవు ♦ నీవె కజుడు
నీవె భోజ్యము భోక్తవు ♦ నిగమభర్త
నీవె సృష్టికి స్రష్టవ్యంబు ♦ నేతవీవె
యట్టి నినుగాంచ పుణ్యంబు ♦ నాకుగాను

బ్రహ్మ—నీతపంబునకు మెచ్చితిని.

తే. గీ. కోరు వైకుంఠవాసంబు ♦ కోర్కెగల్గ
శంభు సాన్నిధ్యమందున ♦ స్థానవాంఛ
గలదె? యమరలోకంబు ♦ ఘనయశంబు
తోడ పాలింపకోరితే ♦ తోషమొదవ

ద్రుప—మున్ను నీవు తపంబునకు మెచ్చి వరంబులనీయ దానిచే నున్మత్తులై యమసదనంబుజేరినవారు వేనకువేలు గలరు. అట్టితరి మీ వరంబులతో బనియేమి.

బ్రహ్మ—నీవు కోరవా?

ద్రుప—వలదు వలదు.

బ్రహ్మ—అటులైన నే పోయెద.

ద్రుప—నిమీలితలోచనుండై

చ. ఒకదెస లచ్చిపాదముల ♦ నొత్తుచు మన్మథచింతచేయగా
నొకదెస నారదాది మును ♦ లోమునినాథయటంచు గొల్వగా

నొకదెస తుంబురాది ఘను ♦ లోయదువంశశశాంకకృష్ణయంచనన్,
అకసుర వందితుండు సక ♦ లాత్ముడు మావిభు డేగుదెంచెసిన్

ఆ. వె. నీలమేఘతుల్య ♦ లాలితదేహుండు
లచ్చిదేహకాంతి ♦ రాజికలియ
మెరుపుమధ్యగలుగు ♦ మేఘరాజినిబోలు
మనముపొంగుచుండె ♦ చనగమనము

విష్ణు—(ప్రవేశించి) ద్రుపదా! సాధారణంబుగ నృపాలురలో నిట్టిభీషణదీక్ష గల్గియుండుట కష్టము. కాన నీకోరిక తెలియబల్కుము.

ద్రుప—(మాటలాడకూరకుండును)

విష్ణు—నేను వాంఛితుండను గానియెడ నేనిచ్చటనుండనేల.

(నిష్క్రమించును)

[ప్రవేశము—శంకరుడు]

ద్రుప—(హర్షముతో)

సీ. మంగళధ్వనియుత ♦ గంగను తలదాల్చి
గర్వంబుపోవంగ ♦ గాచినావు
దక్షుండు తాలేప ♦ తప్పుడై సాధ్విని
భంగపర్చగ వీర ♦ భద్రుపంపి
యజ్ఞంబు సర్వంబు ♦ నంతరింపగజేసి
యతులితకీర్తిచే ♦ నలరినావు
జామదగ్న్యుడు వేడ ♦ శత్రులదున్మాడ
పరశువునిచ్చిన ♦ భవుడవీవు

తే. గీ. యట్టినినుగాంచు పుణ్యమీ ♦ పట్టునందు
లభ్యమగుటచె ధన్యుండ ♦ లలితభర్గ
నాదుకోరిక నెరవేర్చి ♦ నన్ను గావు
మభవశంకర పశుపతి ♦ యమరవినుత

శంక — నీవాంఛితం బేమి?

ద్రుప — శంకరా!

తే. గీ. వైరిపరిభవదావాగ్ని ♦ వహ్నులందు
వైరి పరిభవదావాగ్ని ♦ భరముగాదు
దానవహ్నిని నుదుటను ♦ దాల్చియుండి
వైరిపరిభవమార్చితి ♦ వీరుభంగి

ద్రోణు రణరంగంబున జయింపజాలు సుతుఁబొందునిమ్ము.

శంక — ద్రోణు రణరంగంబున జయింప నాకే శక్యంబుగాదు. అట్టితరి నీకుమారుండా జయించుట!

ద్రుప — అట్లయిన నాతపంబు వ్యర్థమేనా

శంక — ద్రోణుడస్త్రసన్యాసమొనర్చి కపాలరంధ్రమునుండి ప్రాణంబుల వీడుతరి నీకొమరుండు వాని శిరంబు దున్మాడి నీపరిభవ మార్పును

ద్రుప — మహాప్రసాదము.

శంక — యింకనేమైన కోర్కెలుగలవా

ద్రుప —

ఉ. భూసురధర్మరక్షణకు ♦ భూవిభులిచ్చుత విత్తధైర్యముల్
అసురకృత్యముల్ వదలి ♦ యజ్ఞములాదిగ వృద్ధిచెందగా
భూసురులాదిగా జనులు ♦ పోయుత వైదికధర్మశాంతికై
భూసురపాదముల్ గొలిచి ♦ పుణ్యచరిత్రలు ముక్తిపొందుతన్

శంక — నీయభిమతానుసారముగా జరుగుగాక.

(అంతర్ధానమగును)

ద్రోణప్రతిజ్ఞ పంచమాంకము
సమాప్తము

ద్రోణప్రతిజ్ఞ
నాటకానుబంధము
(కాళహస్తి పాపారావు విరచితము)

1

(ద్రుపదునిజూచి ద్రోణుఁడు పాడును)

రణరంగమే నాకు రాజ్యము
సేనల శిక్షించి రిపుల చెండాడెను గాంచెద
యనంతయశశ్చంద్రికల్ వినుమ॥ రణ॥
వీర స్వర్గమున కేను పాటుపడెదనో రాజేంద్ర!
వినుమా! గనుమా! పరికింపగ॥ రణ॥

2

(కాంతారసీమయందు ద్రోణుఁడు పాడును)

సుత జన్మించె గాని యాబిడ్డకున్
బాలుదొరుకకుండెగా॥ సు॥
ఏమి చేయుటకు తోఁచకున్నదే ఎటులు క్షీర
సంపాదనమొనర్తునే నెటులబిడ్డను రక్షింతు॥ సు॥
అరయగ చిన్ననాఁటి చెలికాఁడగు ద్రుపదుఁడు
గలడుగా యాతఁడే మనునోగదా॥ సు॥

3

(రాజసభయందు ద్రోణునిజూచి ద్రుపదుఁడు పాడును)

ఇది వింతగ దోచుచు నుండెన్॥
గన నాశ్చర్యంబుగ నుండెన్॥ ఇది॥
పేదబాపడట నాదుమిత్రుఁడట చూడగ చోద్యంబయ్యెన్
రాజపుత్రునకు పేదబాపనికి స్నేహమెటులను నబ్బున్
పరికింపగ నిదియంతయు బూటకమేయగున్। ఓ॥ ఇది॥

4

(ద్రుపదుని కొలువువీడి ద్రోణుఁడు పాడును)

అక్కటా! ఏమి! నాదు దుస్థితి గనఁవిచారమగుచు నుండెన్॥ అ॥
మిత్రుఁడని ధనమిచ్చునని పోవఁగ తలపరాని యవమానము
ఘటిల్లెన్ ఛీ! ఏలయీబ్రదుకు నిశ్చయముగ మరణమే

పరికింపఁగ భాగ్యమున్
దారుణ పరాభవాగ్ని నన్ దహియింపుచునుండెఁ
ఏమిసేతు నెటులసైతు నీజడుని యవమానమున్॥ అ॥

5

(పాండురాజునిజూచి ద్రోణుఁడు పాడును)

రాజేంద్ర! నేను పేదపారుడన్ నన్నిపు కావ వేడవచ్చినాడ॥ రా॥
జన్మించిన సుతున కేను మహాదారిద్ర్య పెనుభూతమునకు
చిక్కి యాబిడ్డకు పాలను పోసి పెంచ నశక్తుండ నైతి॥ రా॥
గోవుల యాచించెదనే మూడు గోవులైన చాలునాకు
అస్త్రశాస్త్రప్రావీణ్యతగలదు నాకువలయునెడల ప్రదర్శించెద॥ రా॥

6

(ద్రుపదునిజూచి యర్జునుఁడు పాడును)

ఛీ! ఛీ! తులువా! ప్రేలెదవేరా? మద్గురువర్యున్ దూషించెదవే॥ ఛీ॥
నోరుఎత్తినను కదనరంగమున చీల్చి చంపివైతు నోరోరీ॥ ఛీ।
అఖండశాస్త్రాస్త్ర పారీణుఁడున్ కురుపాండవగురువర్యున్
నోటికి వచ్చినరీతిని ప్రేలెదుజాగ్రత్తగ మసలుముఇంకన్॥ ఛీ॥

7

(ద్రుపదసహితుఁడై అర్జునుఁడుపాడును)

కృతార్థుఁడనైతిగా నో గురువర్య నేఁడు। కృ॥
భవద్వాంఛను దీర్పఁగ యత్నించి యేను
నతిసులభముగ ననాయాసముగ। కృ॥
హీనుఁడగు నీ రాజునుబట్టి కట్టితెచ్చితి।
వీఁడే పాంచాలరాజు క్రూరదర్ప ద్రుపదుఁడీతఁడె। కృ॥

8

(మంగళహారతి)

మంగళము రామునికి మంగళము పేంద్రునికి మంగళము। జయమంగళం
మంగళము శ్రీశునకు మంగళము కమేశునకు మంగళము శుభమంగళం॥
మంగళము మేశునకు మంగళము శా[illegible]నికి మంగళము లక్ష్మికి జయమంగళం॥

END OF
TITLE